


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 30 డిసెంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 284 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## శాసన మండలి ఎన్నికల ఓటరు జాబితా షెడ్యూల్ విడుదల



2లో..

# కాళేశ్వరంలో అవినీతి

### -50 టిఎంసి నీళ్లకు లక్ష కోట్ల ఖర్చా - బిఆర్ఎస్‌ను నిలదీసిన మంత్రులు



**కాళేశ్వరం, డిసెంబర్ 29 (అక్షరం న్యూస్)**
కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లక్ష కోట్ల అవినీతి జరిగిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అక్కడికి చేరుకున్నారు. అనంతరం హెలికాప్టర్ లో మేడిగడ్డ ప్రాజెక్ట్ ను పరిశీలించారు. మేడిగడ్డ ప్రాజెక్టులో పిల్లర్లు కుంగిపోవడం, బ్యారేజీ వంగడం, పిల్లర్లు పగలడం, అన్నారం బ్యారేజీలో సిపేజ్లు ఏర్పడడం, ప్రాజెక్టు డిజైన్ లోపాలు వంటి పలు అంశాలు రాష్ట్ర ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అక్టోబర్ 21న మేడిగడ్డ పిల్లర్ కుంగింది, నవంబర్ 30 న ఎన్నికలు జరిగితే, డిసెంబర్ 3న ఫలితాలు వచ్చాయి. డిసెంబర్ 7వరకు కేసీఆర్ సీఎం గా

మిగతా 2లో..

## విద్యుత్ కొరత రాకుండా బొగ్గు ఉత్పత్తి చేయండి

- రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలి
- ఒడిశా నైని బొగ్గు బ్లాక్‌ను ప్రారంభించేందుకు ఫోకస్ పెట్టండి
- కార్మికుల సంక్షేమాన్ని విస్మరించొద్దు
- రాష్ట్ర సచివాలయంలో సింగరేణి లోని అన్ని విభాగాల అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష

● 2లో



# 8.97 శాతం పెరిగిన నేరాలు

### 175 మందిపై పీడీ యాక్ట్: డీజీపీ రవిగుప్తా

**హైదరాబాద్ డిసెంబర్ 29 (అక్షరం న్యూస్)**
రాష్ట్రంలో గతేడాదితో పోలిస్తే 8.97 శాతం నేరాలు పెరిగాయని డీజీపీ రవిగుప్తా అన్నారు. రోడ్డు ప్రమాదాలు ఒక శాతం తగ్గాయని చెప్పారు. కోర్టు శిక్షలు 41 శాతం, జీవిత ఖైదు 39 శాతం పెరిగాయని వెల్లడించారు. రాష్ట్ర వార్షిక నేర నివేదికను డీజీపీ రవిగుప్తా విడుదల చేశారు. నేరాలకు పాల్పడుతున్న 175 మందిపై పీడీయాక్ట్ నమోదుచేశామన్నారు. సమాజానికి డ్రగ్స్, సైబర్‌క్రైమ్ సవాలుగా మారాయని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించామని తెలిపారు.ఈ ఏడాది 2,13,121 కేసులు నమోదుచేశామని వెల్లడించారు. గత ఏడాదితో పోలిస్తే 17.59 శాతం సైబర్‌క్రైమ్ నేరాలు పెరిగాయని చెప్పారు. ఈ ఏడాదిలో జీరో ఎఫ్ఐఆర్‌లు 1,108 నమోదు చేశామన్నారు. 73 రేప్ కేసుల్లో 84 మందికి జీవిత ఖైదు పడిందని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే డ్రగ్స్ కేసులు 15.6 శాతం పెరిగాయన్నారు. 2023లో 25,260 కిలోల గంజాయి పట్టుబడిందని, 1240 గంజాయి మొక్కలు సీజ్ చేశామన్నారు. 2583 మందిని అరెస్టు చేశామని తెలిపారు. డ్రగ్స్‌పై పటిష్ఠ నిఘా కొనసాగుతున్నదని వెల్లడించారు. డ్రగ్స్ నియంత్రణకు యాంటీ నార్కోటిక్ బ్యూరో ఏర్పాటు చేశామన్నారు. 59 కేసుల్లో 182 మందిని అరెస్టు చేశామని తెలిపారు. 175 మంది రిపీటెడ్ డ్రగ్స్ పెడ్లర్స్‌పై పీడీయాక్ట్ నమోదుచేశామన్నారు. 12 మంది విదేశీ అఫెండర్స్‌ను అరెస్టు చేశామని, డ్రగ్స్ తీసుకుంటున్న 536 మందికి కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 1877 ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదయ్యాయని చెప్పారు.



## పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలి

✓ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పిలుపు



**రాజన్న సిరిసిల్ల డిసెంబర్ 29 (అక్షరం న్యూస్)**
పార్లమెంట్ ఎన్నికల్లో నూతనోత్సాహంతో పనిచేసి సత్తాచాటాలని బీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్నా.. లేకున్నా ప్రజల పక్షాన ఉండి వారి సమస్యలు

మిగతా 2 లో..

## లోక్‌సభ ఎన్నికలకు బీఆర్ఎస్ సన్నద్ధం..

జనవరి 3 నుంచి సన్నాహక సమావేశాలు




● 2లో

## ఆర్టీసీ ప్రయాణికులకు గుడ్‌న్యూస్..

రేపు రోడ్డెక్కనున్న 80 కొత్త బస్సులు



● 2లో

## అధికారులందరూ ప్రజా సంక్షేమానికి అంకితభావంతో పనిచేయాలి

### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి అనసూయ సీతక్క

**హైదరాబాద్ డిసెంబర్ 29 (అక్షరం న్యూస్)**
గ్రామాల్లో మౌళికసదుపాయాల ను కల్పిస్తూ అధికారులు నిబద్ధతతో, అంకితభావంతో పనిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. శు క్రవారం సెక్రటేరియట్లో తన శాఖా అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో ఎలాంటి జాప్యం జరగకూడదని సూచించారు.కిందిస్థాయి అధికారులు కూడా శాఖ పురోగతికి, ప్రజలకు ఉపయోగపడే పనులు చేసేందుకు సూచనలు, సలహాలను ఇవ్వాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలతో అధికారులకు వివరించడానికి వస్తే వెంటనే పరిష్కరించాలని , కార్యాలయాలకు తిప్పుకోవద్దని ఆదేశించారు. గ్రామీణాభివృద్ధి అధికారుల రెండునెలల జీతాల కోసం రూ. 46 కోట్లను ఆమె విడుదల చేశారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, కమిషనర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోండి

### ప్రభుత్వ పథకాలను అందుకోండి: మంత్రి దామోదర రాజనర్సింహ

**ఆందోల్ డిసెంబర్ 29 (అక్షరం న్యూస్)**
ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువ చేసి ప్రతి తరానికి సంక్షేమం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ. అందోల్ నియోజ కవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన' కార్యక్రమంలో మంత్రి పాల్గొని

మిగతా 2 లో..




## సీఎం రేవంత్ తొలి విదేశీ పర్యటన

జనవరిలో దావోస్‌కు పయనం



● 2లో

# కాళేశ్వరంలో అవినీతి

ఉన్నారని. కానీ కాళేశ్వరం పై ఒక్కసారి మాట్లాడలేదని, ఇది చాలా సిగ్గుపడాల్సిన సంఘటన అని, అన్ని విషయాలు నిర్దారణ చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాళేశ్వరం పై మా పార్టీ విధానం ఒకటే.. ప్రాణహిత చేవెళ్ల ని 35 వేల కోట్లతో నిర్మించాలి అనేది మా విధానం అన్నారు. కానీ ప్రాజెక్టు కట్టే పనిలో ఉండగా ప్రభుత్వం మారిందన్నారు. మా ప్లాన్ మార్చేసి.. ప్రాజెక్టు లొకేషన్ బీఆర్ఎస్ మార్చిందని అన్నారు. పదేళ్ళలో ఏం జరిగిందో అందరికి తెలుసన్నారు. 35 వేల కోట్ల తో మేము కట్టాలి, . కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లకు ఖర్చు పెరిగిందన్నారు. కాళేశ్వరం ప్రారంభం నుంచి మాకు అనుమానాలు ఉన్నాయన్నాయని అన్నారు. నిజానిజాలన్నింటినీ మీడియా కు వెల్లడిస్తామని, మూడేళ్లలో ఈ ప్రోజెక్ట్ కుంగటం సిగ్గు చేటని, దీన్ని ఎవరు నిర్మించారో వారే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. కాళేశ్వరంతో వడ్డీల భారం తప్పితే ఎలాంటి ప్రయోజనం లేదు. త్వరలోనే కాళేశ్వరంపై జ్యూడిషియల్ ఎంక్వైరీ వేస్తాం" అని తెలిపారు.

కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం తుగ్లక్ చర్యే – కోమటిరెడ్డి వెంకట రెడ్డి..

ప్రాజెక్టుల నిర్మాణం కోసం మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసలు ఇంజినీర్ల సలహాలు తీసుకున్నారా? అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. ప్రాజెక్టులను ఇంజినీర్ల సలహాలు తీసుకొని కట్టారా? లేక కేసీఆరే స్వయంగా చీఫ్ ఇంజినీర్‌గా డిజైన్ చేశారా? ప్రజలకు తెలియాలన్నారు. సాధారణంగా కిందకు వెళ్లే నీటిని బ్యారేజీ కట్టి పైకి తీసుకు వచ్చి మళ్లీ కిందకు వదలడం తుగ్లక్ చర్య అన్నారు.

అధికారులు ఇచ్చిన ప్రజెంటేషన్ చూసిన తర్వాత ఆశ్చర్యం వేసిందన్నారు. అసలు ఇలాంటి ప్రాజెక్టు కట్టమని చెబితే మీరు (ఇంజినీర్లు, అధికారులను ఉద్దేశించి) సెలవు పెట్టి వెళ్లవలసింది%ొా% అని సూచించారు. అసలు ఏం పిచ్చి ప్రాజెక్టు ఇది అని వ్యాఖ్యానించారు. అసలు ఇక్కడ మూడో టీఎంసీ అవసరమే లేదన్నారు. ముఖ్యమంత్రి అయినా% మంత్రులు అయినా ఎవరు ఉన్నా ప్రజల కోసం ఇంజినీర్లు తప్పును తప్పుగా చెప్పాల్సిందే అన్నారు. మీరు ప్రజలను కాపాడాల్సిన వారు అని ఇంజినీర్లతో అన్నారు. ప్రాణహిత, గౌరవెల్లి ప్రాజెక్టులు పూర్తి చేస్తే కాంగ్రెస్ పార్టీకి పేరు వస్తుందనే ఉద్దేశ్యంతో వాటిని పక్కన పెట్టారన్నారు. ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఇలాంటి పరిస్థితి ఉంటే అధికారులు సెలవు పెట్టి వెళ్లాలన్నారు.

కొండపోచమ్మ ఎప్పటికీ నీరు ఉంటుందని% కానీ అక్కడి నుంచి ఫామ్ హౌస్‌కు తప్ప ఎక్కడకూ నీరు వెళ్లడం లేదన్నారు. ఇంత ఖర్చు చేస్తే అసలు ఎంత ఆయకట్టుకు నీరు వచ్చింది? అని ప్రశ్నించారు.

మరో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కాళేశ్వరం కోసం ఎంత విద్యుత్‌ను ఉపయోగించారు? అని ప్రశ్నించారు. మేడిగడ్డ కుంగినప్పుడు గత ప్రభుత్వం ఎందుకు స్పష్టతను ఇవ్వలేకపోయిందన్నారు. రైతులకు వీటికి సంబంధించి స్పష్టమైన సందేశం పంపించాల్సి ఉందన్నారు.

తప్పు ఎలా జరిగిందో ప్రజలకు తెలవాల్సిందే – దుద్దిళ్ల

తమకు ఎవరి మీద వ్యక్తిగత కోపం లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో ఏం జరిగిందో ప్రజలకు తెలియాల్సి ఉందన్నారు. అసలు తమ వద్ద మూడు బ్యారేజీలు ఉన్నప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదని తాగు, సాగునీటికి ఇబ్బంది అవుతోందన్నారు. మేడిగడ్డ వద్ద పిల్లర్లు కుంగిపోవడం అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో బుడగలు రావడం తెలిసిందేనని%ొా% ఈ క్రమంలో ఈ ప్రాజెక్టులకు సంబంధించి ఏం జరిగిందో తెలుసుకోవాల్సి ఉందన్నారు.

50 టిఎంసి నీళ్లకు లక్ష కోట్లు ఖర్చా.. పొంగులేటి..
గత ప్రభుత్వం నిర్మాణంలో రూల్స్? పాటించనందుకే కుంగి పోయిందని మంత్రి పొంగులేటి అన్నారు. టాప్? లాగ్? గేట్స్? పనిచేయకపోయినందుకే కుంగిపోయిందన్నారు. తన మార్కు కనిపించాలనే ఉద్దేశంతోనే మేటిగడ్డ బ్యారేజ్? ను నిర్మించారన్నారు. ఈ ప్రాజెక్ట్? ఖర్చు ప్రతి పైసా కూడా అప్పు చేసి గత ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. ఇప్పుడు ఆ సొమ్ముకు మార్కెట్? రేటు కంటె 12 శాతం ఎక్కువ వడ్డీ కడుతున్నామ్నారు. లక్ష కోట్లతో 50 టీఎంసీలు ఎత్తిపోస్తున్నారున్నారు. మేడిగడ్డ నష్టాన్ని ఏజన్సీతో కట్టిస్తారా లేదా అని బీఆర్?ఎస్? నేతలను ప్రశ్నించారు. గత ప్రభుత్వం ప్రజలపై ఎంత భారం పడుతుందో ఆలోచించలేదన్నారు. ఇది ఒక్క పిల్లర్? తో ఆగేదని కాదన్నారు. కాళేశ్వరం డ్యామేజ్ కావడం దురదృష్టకరమన్నారు. లక్షల కోట్లతో నిర్మించిన ప్రాజెక్టులకు బిల్డర్లదే బాధ్యత అని అన్నారు. ఇంత భారీ ప్రాజెక్టులో జరిగిన అక్రమాలను బయటపెడతామన్నారు. మేడిగడ్డలో పిల్లర్లు కుంగిపోవడంతో నీటిని నిల్వ చేసుకోలేకపోతున్నారు. నదిలో నీటిని దిగువకు విడుదల చేయాల్సిందేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.
కాళేశ్వరం ప్రాజెక్ట్? నిర్మాణంలో గత ప్రభుత్వ హయాంలో 67 వేల 406 కోట్ల రూపాయిల అవినీతి జరిగిందని మంత్రి శ్రీధర్? బాబు అన్నారు. మేడిగడ్డలో నీరు నిల్వ చేస్తే నీళ్లు నిల్వ చేసిననప్పుడు ఊళు ముంపునకు గురవుతున్నాయి.కాళేశ్వరం అవినీతిని వెలికితీస్తామని అన్నారు. ప్రాజెక్ట్? పై రూపాయి ఖర్చు చేస్తే 50 పైసలు రాబడి మాత్రమే ఉందన్నారు. భారీ వర్షాలకు పంప్? హౌస్? లు ముంపునకు గురయ్యాయన్నారు. సాంకేతిక లోపం ఎవరి నిర్ణయాల వల్ల వచ్చిందని ప్రశ్నించారు. 3వ టీఎంసీ పనులను నామినేషన్? పై ఇవ్వాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు.

## విద్యుత్ కొరత రాకుండా బొగ్గు ఉత్పత్తి చేయండి

**హైదరాబాద్ డిసెంబర్ 29 (అక్షరం న్యూస్)**
వేసవిలో విద్యుత్ కొరత రాకుండా రాష్ట్రంలో అన్ని థర్మల్ కేంద్రాలకు, ఇతర రాష్ట్రాల్లోని థర్మల్ కేంద్రాలకు బొగ్గును నిరంతరాయంగా ఉత్పత్తి చేసి రవాణా చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలోసింగరేణిలోని అన్ని విభాగాలపై సమగ్రంగా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సింగరేణి ఉపరితల భూగర్భగనులు మరియు నూతన ప్రాజెక్టులు, సింగరేణి థర్మల్ ప్రాజెక్టు మరియు సోలార్ ప్రాజెక్టులు, మిషనరీ వినియోగం, బొగ్గు మార్కెటింగ్, రవాణా పై ఆయా విభాగాల డైరెక్టర్ల ద్వారా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు తెలుసుకున్నారు.అలాగే సంస్థ ఆర్థిక స్థితిగతులు, ఉద్యోగ కల్పన, కార్మిక సంక్షేమం, సిఎస్ఆర్ నిధుల కేటాయింపు తదితర అంశాల పైన సమీక్షించారు. 2023– 24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు ఇప్పటి వరకు సాధించిన ప్రగతి గురించి అధికారులు వివరించారు. తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం వేలం పెట్టిన బొగ్గు బ్లాకుల వివరాలు గురించి క్షుణ్ణంగా తెలుసుకుని దానిపై చేపట్టాల్సిన కార్యాచరణ గురించి దిశ నిర్దేశం చేశారు. అదే విధంగా ఒడిశాలో సింగరేణి కాలరీస్ సంస్థకు కేటాయించిన నైని బొగ్గు బ్లాకు ప్రారంభించడానికి ఎదురవుతున్న అవాంతరాలపై చర్చించారు. ఒడిశా నైనీ బ్లాకులో బొగ్గు ఉత్పత్తి కోసం కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ మరియు ఒడిషా ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ సమస్య పరిష్కారం దిశగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా అధికారులకు వెల్లడించారు.కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో బొగ్గు బ్లాక్ లను వేలం వేయడాన్ని అన్ని కార్మిక సంఘాలు సంయుక్తంగా వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో దీని పైన సంస్థకు మేలు జరిగేలా విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని డిప్యూటీ సీఎంకు అధికారులు విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో సింగరేణి ని మరింత విస్తరించడానికి బొగ్గు మైనింగ్ కాకుండా ఇతర ఖనిజ అన్వేషణకు రూపొందించిన ప్రణాళికలు ఏమైనా ఉన్నాయా అని అధికారులను అడిగారు. రాష్ట్ర విభజన చట్టంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణలోని బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని పేర్కొనడంతో సంబంధిత అధికారుల సూచనల మేరకు బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు సాధ్యా సాధ్యాలపై అధ్యయనం చేయడం జరిగిందని వివరించారు.

**కార్మిక సంక్షేమంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టండి**

సింగరేణి కాలరీస్ సంస్థలు పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం పైన ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని ఆయన ఆదేశించారు. కార్మికులకు సంస్థ ద్వారా అందిస్తున్న అలవెన్స్ లు, వైద్య సదుపాయం అందిస్తున్న ఇతర సంక్షేమ కార్యక్రమాల గురించి ఆరా తీశారు. కారుణ్య నియామకాల నియామకాల కోసం జరుగుతున్న మెడికల్ బోర్డు ప్రక్రియ గురించి కులంకుశంగా తెలుసుకున్నారు.ఈ సమావేశంలో ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. శ్రీధర్, డైరెక్టర్లు ఎన్.బలరామ్ (పర్సనల్, ఫైనాన్స్), డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎన్ వి కె శ్రీనివాస్ (ఆపరేషన్స్), జి వెంకటేశ్వర్ రెడ్డి (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) జి.ఆల్విన్, జనరల్ మేనేజర్ (కో ఆర్డినేషన్) ఎం.సురేష్, పాల్గొన్నారు.

## లోక్‌సభ ఎన్నికలకు బీఆర్ఎస్ సన్నద్ధం..

**హైదరాబాద్ డిసెంబర్ 29 (అక్షరం న్యూస్)**

పార్లమెంట్ ఎన్నికలకు భారత్ రాష్ట్ర సమితి సమాయాత్తమవుతున్నది. ఇందులో భాగంగా జనవరి 3 నుంచి పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలను నిర్వహించబోతున్నది. పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ భవన్ వేదికగా వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు, సెక్రెటరీ జనరల్ కే కేశవరావు, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ మంత్రులు హరీశ్‌రావు, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డి తదితర కీలక నేతలు సమావేశాలు నిర్వహించనున్నారు. సమావేశాలు రెండు విడుతల్లో జరుగనున్నాయి. తొలి విడతలో జనవరి 3 నుంచి 12 వరకు తెలంగాణ భవన్‌లో పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్షలు కొనసాగుతున్నాయి.

సంక్రాంతి తర్వాత రెండో విడత..

సంక్రాంతి పండగ నేపథ్యంలో మూడు రోజులు విరామం అనంతరం మళ్లీ సమావేశాలు నిర్వహించనున్నారు. జనవరి 3న ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంతో సన్నాక సమావేశాలు షురూ అవుతాయి. 4న కరీంనగర్, 5న చేవెళ్ల, 6న పెద్దపల్లి, 7న నిజామాబాద్, 8న జహీరాబాద్, 9న ఖమ్మం, 10న వరంగల్, 11న మహబూబాబాద్, 12న భువనగిరి సమావేశాలు జరుగుతాయి. రెండో విడతలో భాగంగా 16న నల్గొండ , 17న నాగర్ కర్నూల్, 18న మహబూబ్‌నగర్, 19న మెదక్ , 20న మల్కాజ్‌గిరి, 21 సికింద్రాబాద్, హైదరాబాద్ నియోజవర్గాల సమావేశాలు జరుగనున్నాయి. సమావేశాలకు ఆయా పార్లమెంట్ పరిధిలోని ముఖ్యులందరినీ ఆహ్వానించనున్నారు. ఆయా పార్లమెంట్ నియోజకవర్గాల ఎంపీలు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, జడ్పీ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, మేయర్లు, మాజీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, జిల్లా పార్టీ అధ్యక్షులు ఇలా కీలక నేతలు సమావేశాలకు హాజరవనున్నారు.

ఎన్నికల్లో వ్యూహంపై చర్చలు
తెలంగాణ భవన్‌లో జరిగే ఈ సమావేశాల్లో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నారు. మీటింగ్‌కు హాజరయ్యే ముఖ్యనేతల అభిప్రాయాలు తీసుకుని పటిష్టమైన కార్యాచరణను రూపొందించనున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం స్వల్ప ఓట్ల శాతం తేడాతోనే అనేక సీట్లు చేజారిన నేపథ్యంలో వాటిపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా జరగబోతున్న ఈ సమీక్షల అనంతరం ప్రజాక్షేత్రంలో ప్రచారపర్వాన్ని బలంగా నిర్వహించేందుకు పార్టీ కసరత్తు చేస్తోంది.

## కాళేశ్వరంపై వాస్తవాలు చెప్పిన కాంగ్రెస్‌కు థ్యాంక్స్ : కడియం శ్రీహరి

కాళేశ్వరంపై వాస్తవాలు వెల్లడించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మాజీ మంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి థ్యాంక్స్ చెప్పారు. బీఆర్ఎస్ శాసనసభాపక్షం కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో రూ.లక్షకోట్ల అవినీతి జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపణలు చేశారని.. అయితే, అధికారులు రూ.93వేలకోట్లు ఖర్చు చేసినట్లు మాత్రమే వెల్లడించారన్నారు. రూ.93వేల కోట్లు ఖర్చు చేసిన ప్రాజెక్టులో రూ.లక్షకోట్ల అవినీతి ఎలా జరుగుతుంది? అంటూ నిలదీశారు.

అధికారులు ఇచ్చిన ప్రజంటేషన్ ప్రకారం 98వేల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరు ఇచ్చామని చెప్పారని.. కాళేశ్వరం ద్వారా ఒక్క ఎకరానికి నీళ్లు కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ చేసిన ప్రచారం అవాస్తవం తేలిందన్నారు. ప్రాజెక్టు కింద ఎకరాకు నీరు ఇవ్వలేదని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారని.. కానీ 98వేల ఎకరాలకు నీరు ఇచ్చినట్లు అధికారులే చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం విడుదల చేసే శ్వేతపత్రాలు, న్యాయ విచారణలను తాము స్వాగతిస్తున్నామన్నారు. తుమ్మిడి హట్టి ద్వారా గ్రావిటీతో నీళ్లు తీసుకురావచ్చని మంత్రి అబద్ధాలు చెప్పారన్నారు. 2008 నుంచి 2014 వరకు కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ మహారాష్ట్రతో ఎందుకు ఒప్పందం చేసుకోలేదని ప్రశ్నించారు.

మొబిలైజేషన్ అడ్వాన్సులు, సర్వేలు, భూసేకరణ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం రూ.6,116 కోట్లు ఖర్చు చేసిందని విమర్శించారు. తుమ్మిడిహట్టి సాధ్యం కాదని తెలిశాకే.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టును రీ డిజైన్ చేసిందని.. కేంద్రం అనుమతులతోనే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగిందన్నారు. మేడిగడ్డ పిల్లర్లు కుంగడం దురదృష్టకరమన్న మాజీ మంత్రి.. విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విచారణకు కమిటీ వేయకుండా మంత్రులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరికాదన్నారు.

తాము కాళేశ్వరానికి జాతీయ హోదా అడగలేదని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడడం సిగుచేటన్నారు. దేశంలో ఒక్క నీటిపారుదల ప్రాజెక్ట్ అంచనాలు పెంచుకోకుండానే పూర్తయ్యిందా? అని ప్రశ్నించిన కడియం.. దీనిపై ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 141 టీఎంసీలు నీటిని చిల్వ చేసేలా రిజర్వాయర్ల నిర్మాణం జరిగిందని చెప్పారు. ల్యాండ్ క్రూజర్స్‌పై కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలను సైతం కడియం తప్పుపట్టారు.

రాష్ట్ర కేబినెట్ ఆమోదంతో ల్యాండ్ క్రూజర్స్ కొనడంలో తప్పేముందని ప్రశ్నించారు. ల్యాండ్ క్రూజర్స్ వచ్చిన తర్వాత వాటిని ప్రభుత్వం వాడుకోదా..? వాటిని అమ్మేస్తారా? అని ప్రశ్నించారు. అందులో ఏమైనా అవినీతి జరిగిందా? అంటూ నిలదీశారు. ప్రగతి భవన్‌ను హాస్పిటల్ చేస్తామన్నారని.. ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని అందులోనే ఉంటున్నారని కడియం ఆగ్రహం వ్యక్తం చేశారు. సెక్రటేరియట్‌కు లంకె బిందెల కోసం వస్తారా? అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి బాధ్యతగా మాట్లాడాలని హితవు పలికారు.



## పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలి

ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేవరకు, పథకాలు ప్రజలకు చేరే వరకు పోరాడాలని సూచించారు. అయ్యప్ప దయ, స్వామి ఆశీస్సులతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. పిల్లాపాపలతో కలకాలం సంతోషంగా ఉండాలని వధూవరులను ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఆప్తులను కోల్పోయిన కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఓవైపు శుభకార్యాలు, మరోవైపు ఆప్తులను కోల్పోయిన కుటుంబాలను కలిసి పరామర్శించి 'నేనున్నా' అంటూ కేటీఆర్ ధైర్యం చెప్పారు. వార్డులోని ప్రజలను కలిసి 'బాగున్నారా' అంటూ యోగా క్షేమాలు తెలుసుకుంటూ ఆప్యాయంగా పలుకరించారు. అనంతరం వచ్చే పార్లమెంటు ఎన్నికల సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాజకీయ జన్మనిచ్చిన సిరిసిల్ల ప్రజలకు తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని పునరుద్ఘాటించారు. అభివృద్ధిలో సిరిసిల్లను రాష్ట్రానికే ఆదర్శంగా నిలిపానని అన్నారు. ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉందని, అందుకు తాను శాయాశక్తులా కృషి చేస్తానని చెప్పారు. ప్రజాపాలనలో అర్హులందరితో అన్ని పథకాలకు దరఖాస్తు చేయించాలని నాయకులకు సూచించారు. పట్టణ ప్రజలకు ఏ సమస్యలున్నా, ఎలాంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే స్పందించాలని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విలీన గ్రామాలను తిరిగి గ్రామ పంచాయతీలుగా చేసేందుకు మున్సిపల్‌లో తీర్మానం చేయాలని చైర్‌పర్సన్ జిందం కళ, కౌన్సిలర్లను ఆదేశించారు. అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా నేరుగా తనకు చెప్పాలన్నారు. స్వయంగా తానే వచ్చి పరిష్కరిస్తానని స్పష్టం చేశారు.

## ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోండి

లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం ప్రజల్లోకి వెళ్లి ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టి 6 హామీల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. డిసెంబరు 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో ప్రజాపరిపాలన సమావేశాలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రభుత్వం పరిశీలిస్తుందని చెప్పారు. అభయ హస్తంలో భాగంగా మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు తదితర పథకాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, అనివార్య కారణాల వల్ల ఈరోజు దరఖాస్తు చేసుకోలేని లబ్ధిదారులు గ్రామ పంచాయతీలో సమర్పించవచ్చని తెలిపారు.ఈ నెల 6వ తేదీలోగా మున్సిపల్ కార్యాలయంలో అందజేయవచ్చునని తెలిపారు.. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ హామీని ఇప్పటికే నెరవేర్చామని, పరిమితిని రూ. ఆరోగ్యశ్రీలో 10 లక్షలు. 100 రోజుల్లో అర్హులైన వారికి 6 హామీలు అమలు చేస్తామన్నారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని అధికారులు విజయవంతం చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపునిచ్చారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా 95 శాతం మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. ఇంకా ఏమైనా సమస్యలుంటే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజలు నమ్మకంతో మాకు అవకాశం ఇచ్చారని, వారి కష్టాలు, సుఖాల్లో అండగా ఉంటామని మంత్రి తెలిపారు. ప్రజలు ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శరత్ కుమార్, మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## శాసన మండలి ఎన్నికల ఓటరు జాబితా షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్ డిసెంబర్ 29 (అక్షరం న్యూస్)**
తెలంగాణలో రాష్ట్ర శాసన మండలిలో త్వరలో ఖాళీ కానున్న రెండు ఎమ్మెల్సీ స్థానాల భర్తీకి ఎన్నికల సంఘం శుక్రవారం ఓటరు జాబితా షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఎమ్మెల్సీ స్థానాలకు ఓటరు జాబితా షెడ్యూల్‌ను ప్రకటించింది. ఇటీవల ఆయా స్థానాలు ఖాళీ కావడంతో ఎన్నికలకు ఈసీ సిద్ధం చేస్తున్నది. ఫిబ్రవరి 24న ముసాయిదా జాబితా ప్రకటించనుండగా.. మార్చి 14 వరకు అభ్యంతరాల స్వీకరించనున్నారు. ఏప్రిల్ 4న ఓటర్లకు జాబితా విడుదల చేయనున్నది. పట్టభద్రులందరూ ఓటరు నమోదు చేసుకోవాల్సిందేనని ఈసీ స్పష్టం చేసింది.

## ఆర్టీసీ ప్రయాణికులకు గుడ్‌న్యూస్..

**హైదరాబాద్ డిసెంబర్ 29 (అక్షరం న్యూస్)**
ప్రజలకు మెరుగైన నాణ్యమైన సేవలు అందించేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కృషి చేస్తున్నది. ఎప్పటికప్పుడు రవాణారంగంలో వస్తున్న మార్పులను అందిపుచ్చుకుంటూ.. వినూత్న పద్ధతుల్లో ప్రయాణికులకు చేరువవుతున్నది. ఈ క్రమంలోనే ప్రయాణికుల సౌకర్యార్థం కొత్త బస్సులను కొనుగోలు చేస్తున్నది. ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.400 కోట్ల వ్యయంతో 1,050 కొత్త డీజిల్ బస్సులను కొనుగోలు చేయాలని నిర్ణయించింది.

ఇందులో 400 ఎక్స్‌ప్రెస్, 512 పల్లె వెలుగు, 92 లహరి స్లీపర్ కమ్ సీటర్, మరో 56 ఏసీ రాజధాని బస్సులను కొనుగోలు చేయనున్నది. వీటికి తోడు పర్యావరణ హితమైన ఎలక్ట్రిక్ వాహనాలను హైదరాబాద్ సిటీలో 540, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 500 బస్సులను అందుబాటులోకి తెచ్చేందుకు ఆర్టీసీ యాజమాన్యం చర్యలు చేపడుతున్నది. కొత్త బస్సులన్నీ విడుతలవారీగా వచ్చే ఏడాది మార్చి నాటికి ప్రయాణికులకు అందుబాటులోకి తేవాలని ప్రణాళికలు రూపొందించింది.

ప్రస్తుతం మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణం నేపథ్యంలో బస్సుల్లో రద్దీ పెరిగింది. ఈ క్రమంలో అత్యాధునిక హంగులతో 80 కొత్త బస్సులు శనివారం రోడ్డెక్కించేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో 30 ఎక్స్‌ప్రెస్, 30 రాజధాని ఏసీ, 20 లహరి స్లీపర్ కమ్ సీటర్ (నాన్ ఏసీ) బస్సులున్నాయి. ఆయా బస్సులను హైదరాబాద్ నగరంలోని ఎన్టీఆర్ మార్గ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉదయం 10 గంటలకు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ ప్రారంభించనున్నారు.

## సీఎం రేవంత్ తొలి విదేశీ పర్యటన

**హైదరాబాద్ డిసెంబర్ 29 (అక్షరం న్యూస్)**
తొలిసారి రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి హోదాలో విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. జనవరి నెలలో ఆయన స్విట్జర్లాండ్ పర్యటనకు వెళ్లనున్నారు. జనవరి 15–19 మధ్య దావోస్‌లో జరగనున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు.సీఎంతో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఉన్నతాధికారులు దావోస్‌కు వెళ్లనున్నారు. ఈ సదస్సులో భాగంగా ప్రపంచంలోని ప్రముఖ కంపెనీల సీఈవోలతో సీఎం సమావేశం కానున్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం వల్ల కలిగే అవకాశాలు, ప్రయోజనాల గురించి వారికి వివరించనున్నారు. తెలంగాణ ఇప్పటికే పలు కంపెనీల్లో పెట్టుబడులు పెట్టగా, ఆ కంపెనీల ప్రతినిధులతో తెలంగాణ ప్రతినిధి బృందం భేటీ కానుంది. రాష్ట్రంలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని కోరనున్నారు.

ఇది ఇలా ఉంటే , వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో వంద దేశాలకు చెందిన రాజకీయ నేతలు, వ్యాపారవేత్తలు పాల్గొంటారు. ఈసారి ల్యాబ్ నుంచి లైఫ్ టు లైఫ్ – సైన్స్ ఇన్ యాక్షన్ అనే అంశంతో ఐదు రోజుల పాటు సమావేశాలు జరగనున్నాయి. ఈ సదస్సులో మన దేశంలోని కేంద్రమంత్రులతో పాటు వివిధ రాష్ట్రాల మంత్రులు, అధికారులు కూడా పాల్గొంటారు. గత పదేళ్లలో హైదరాబాద్ నగరం ఎంతో అభివృద్ధి చెందింది. చాలా కంపెనీలు నగరంలో కార్యాలయాలు ప్రారంభించి భారీగా పెట్టుబడులు పెట్టాయి. ఈ అభివృద్ధిని కొనసాగించాల్సిన బాధ్యత రేవంత్ ప్రభుత్వానిదే. నగరాభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం రేవంత్ రెడ్డి స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

# ద్వితీయ పుష్కర కుంభాభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి





**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/ డిసెంబర్ 29 అక్షరం న్యూస్/**

నర్సంపేట అయ్యప్ప దేవాలయంలో ద్వితీయ కుంబాభిషేకంలో భాగంగా రాష్ట్రంలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అయ్యప్ప స్వామిని వేడుకున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిఅయ్యప్ప స్వామికి తొలి కలశాన్ని సమర్పించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.నర్సంపేట నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నానని నర్సంపేట శాసనసభ సభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు.నర్సంపేట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో గత మూడు రోజులుగా నవ చండీ హెూమం, సహస్ర కలిశాభిషేకం ఈరోజు చివరిగా ద్వితీయ పుష్కర కుంభాభిషేకం కార్యక్రమా%శీ%లో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని స్వామివారికి ప్రథమ కలశాన్ని తీసుకొని దేవాలయం అర్చకులతోపాటు, తుని శ్రీ పీఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి వారు బ్రహ్మశ్రీ వెంకటేశ్వర శర్మ తో పాటు అర్చకుల మంత్రోచ్చారణ నడుమ అయ్యప్ప స్వామి దేవాలయం పైన కలశంతో అభిషేకం నిర్వహించారు.అంతకుముందు అయ్యప్ప స్వామి దేవాలయ ట్రస్ట్ కమిటీ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ కమిటీ సభ్యులు మంగళ వాయిద్యాలతో నర్సంపేట ఎమ్మెల్యే మాధవ రెడ్డి కి స్వాగతం పలికి అనంతరం నూతన వస్త్రాలు బహుకరించి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరికీ సేవలు అందించే విధంగా ఆ అయ్యప్పస్వామి కరుణాకటాక్షాలు మాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఉండాలని అన్నారు..ఈ కార్యక్రమంలో నర్సంపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ప్రజాప్రతినిధులు మండల నాయకులు పట్టణ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాల నాయకులు మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలు జాడేది ...?

**మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఖాళీ కుర్చిలు**

**వారంరోజుల నుంచి ఉపాధ్యాయురాలు ఇష్టారాజ్యం**







**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ డిసెంబర్ 29(అక్షరం న్యూస్)**

గంగారం మండల కేంద్రము లో ని కోమట్లగూడెం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఉపాధ్యాయురాలు కోసం పిల్లలు ఎదురు చూస్తున్నారు ఉదయం 10 గంటలైనా ఉపాధ్యాయురాలు పాఠశాల కు రాకపోవడంతో వచ్చే పిల్లలకు తాళం వేసి ఉండడంతో తిరిగి పిల్లలు ఇంటికి వెళ్లి పోయారు 10.30తరువాత ఉపాధ్యాయురాలు రాక దింతోకోమట్లగూడెం గ్రామ (పంచాయతీ పిల్లలకు అందుబాటులో ఉపాధ్యాయురాలు లేక పోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాద్యాయురాలు సిబ్బంది ఇష్టా రీతిన వ్యవహరించడం సరికాదని గ్రామ (ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి దీనిపై మండల అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరారు

## దుద్దునపల్లి బాలిక గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కు ఎంపిక



**కరీంనగర్/సైదాపూర్,డిసెంబర్29(అక్షరం న్యూస్):**

మండలంలోని దుద్దెనపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి అజయ్ ప్రవళిక ల కూతురు తాళ్లపల్లి చైత్ర గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కు ఎంపికయ్యారని తాళ్లపల్లి చైత్ర నాన్న తాళ్లపల్లి అజయ్ కుమార్ శుక్రవారం తెలిపారు. జమ్మికుంట లోని కాకతీయ స్కూల్లో ఐదవ తరగతి చదువుతున్న చైత్ర ఈ నెల 24న హైదరాబాదులోని భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య పోటీలో పాల్గొని ప్రతిభ కనబరిచి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు కు చోటు సంపాదించారని తెలిపారు.ఈ సందర్భంగా చైత్ర చదువుతున్న కాకతీయ స్కూల్ యాజమాన్యం అధ్యాపకులు, మిత్రులు,బంధువులు,చైత్రను అభినందించారు.ఉద్యోగరీత్యా చైత్ర అమ్మానాన్న జమ్మికుంటలో ఉంటున్నారు.పలువురు చైత్ర కు అభినందనలు తెలిపారు.

## స్పీడ్ బ్రేకులను ఏర్పాటు చేయాలి.

**హనుమకొండ/ పరకాల /డిసెంబర్ 29, అక్షరం న్యూస్.**

పరకాల పట్టణ కేంద్రంలోని మాధారం కాలనీలో సి సి రోడ్ల ఏర్పాట్లు పూర్తయి దాదాపు 6నెలలు గడుస్తున్నా స్పీడ్ బ్రేకర్స్ వేయలేదని, కాలనీ పరిధిలో ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులు, చాలా మంది చిన్న పిల్లలు రోడ్లపై నడుస్తున్న క్రమంలో వాహనాల వేగం వేగంగా రావడం, పెద్ద వాహనాల రాకపోకల వల్ల ఏర్పడే ప్రమాదలను అదిగమించాలంటే కేవలం స్పీడ్ బ్రేకర్స్ వల్లనే సాధ్యమవుతుందని ప్రజలు కోరడంతో భీమ్ సేవా సంస్థ నాయకులు శుక్రవారం రోజు పరకాల మున్సిపల్ కమిషనర్ శేషాంజనేయ స్వామిని కలిసి స్పీడ్ బ్రేకర్స్ సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని మాధారం భీమ్ సేవా సంస్థ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో భీమ్ సేవా సంస్థ వ్యవస్థాపకులు గూడెల్లి నాగేంద్ర బాబు, స్వేరో నాయకులు మంద మనోజ్, కాంగ్రెస్ యూత్ నాయకులు దుప్పటి క్రాంతి, రాజ్ కుమార్, ఆటో యూనియన్ నాయకులు గూడెల్లి శంకర్,సలహా దారులు నాగెల్లి సంతోష్, నాగెల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థినీ విద్యార్థులు సామజిక మాద్యమాల పట్ల అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్త వహించాలి"





**సూర్యాపేట/నేరేడుచర్ల/డిసెంబర్ 29 (అక్షరం న్యూస్):-**

విద్యార్థులు సోషల్ మీడియా వలన జరుగుతున్న అనర్థాల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ మాదంశెట్టి చైతన్య అన్నారు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు అవగాహనా సదస్సు నిర్వహించారు విద్యార్థిని విద్యార్థులకు సోషల్ మీడియా వలన జరుగుతున్న అనర్థాల పట్ల అవగాహన కల్పించడంతో పాటు కెరిర్ గైడెన్స్, పోక్సో యాక్ట్ గురించి వివరణతోపాటు బాల్యవివాహలపై అవగాహన సేఫ్ టచ్ అన్సేఫ్ టచ్ రుతుక్రమ పరిశుభ్రత నిర్వహణ లింగ సమానత్వం స్కూల్ డ్రాప్ అవుట్ హెల్ప్ లైన్స్ గురించి వివరించారు ప్రధానోఉపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమం విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉండి విలువలతో కూడిన విద్య అందే అవకాశం ఉంటుందన్నారు కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ కుక్కడపు వినోద్ జూలూరి రేవతి మరియు ఉపాధ్యాయులు మాతంగి సైదులు కట్టా వెంకటేశ్వరరావు చల్లా ప్రభాకర్ రెడ్డి భవాని రవికుమార్ కృష్ణ ప్రసాద్ అన్నపూర్ణ నగేష్ లాల్ సాహెబ్ విజయలక్ష్మి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై భారీ గా కాంగ్రెస్ లో చేరికలు

**కొనతం చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో**





**సూర్యాపేట/ నేరేడుచర్ల/డిసెంబర్ 29 (అక్షరం న్యూస్):-**

నేరేడుచర్ల మండలం సోమారం గ్రామం నుండి తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రవ్యాప్తంగాకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి , ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల అమలు కార్యక్రమాల కు ఆకర్షితులై బి ఆర్ఎస్ పార్టీ శుక్రవారం 300 మంది కార్యకర్తలు నేరేడుచర్ల మండల పార్టీ అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల నాయకులు తాళ్ల సురేష్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి పెద్దపంగా అజయ్ సోమారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్దపంగా ప్రవీణ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దోరీ పల్లి రవి ఎస్.కె రహీముద్దీన్ పకీర్ మహ్మద్ షేక్ అజీజ్ ఏ వన్ కరీం దండ సంజీవరెడ్డి కృష్ణారావు మామిడి శ్రీను రవి పెద్దపంగా కర్ణాకర్ పెద్దపంగా చార్లెస్ కారింగుల వెంకటేశ్వర్లు పెండెం సైదులు కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ తదితరులు పాల్గొన్నారు.

## 6వ వార్డులో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ.




**హనుమకొండ/ పరకాల /డిసెంబర్ 29, అక్షరం న్యూస్.**

పరకాల పట్టణంలోని ఆరో వార్డు విలీన రాజుపేట గ్రామంలో శుక్రవారం కౌన్సిలర్ దామర మొగిలి ఆధ్వర్యంలో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా దామర మొగిలి మాట్లాడుతూ ఆరో వార్డులోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగుర్ల.



**హనుమకొండ/ పరకాల /డిసెంబర్ 29, అక్షరం న్యూస్.**

హనుమకొండ జిల్లా, నడికూడ నర్సక్కపల్లి గ్రామానికి చెందిన ఇటికాల రాధా బాబురావు ఏకైక పుత్రిక సాయి అఖిల్ రావుల వివాహ మహెూత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను మాజీ తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగుర్ల వెంకటేశ్వర్లు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు తెలంగాణ బీసీ సంగం రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, హనుమకొండ జిల్లా ఆర్ఎంపి, పీఎంపీల సంఘం అధ్యక్షుడు నాగుర్ల సంతోష్ రావు, నాయకులు నాగుర్ల రాజేశ్వరరావు, శ్రీనివాస్ రావు, నర్సింగ రావు, స్థానిక ఎంపిటిసి రూపా దేవేందర్, సురావు శివరావు, మోర్తాల దేవేందర్,లోనే రాజు, కౌడగాని శ్రీనివాస్, సురావు రాజయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే ప్రజా పాలన ఎమ్మెల్యే దొంతి



**వరంగల్ జిల్లా/ ఖానాపూర్ మండలం/ డిసెంబర్ 29 అక్షరం న్యూస్/**

మండలంలోని దబిడిపేట గ్రామంలో ప్రజా పాలన అభయ హస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిరాష్ట్రంలో ప్రజల వద్దకే పాలన వచ్చిందని ఎమ్మెల్యే దొంతి అన్నారుఖానాపురం మండలం దబిడిపేట గ్రామంలో ప్రజా పాలనలో బాగంగా అభయహస్తం గ్యారంటీ ల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ 6 గ్యారంటీలను అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రజా పాలనను ప్రారంభించిందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సమాచారాన్ని సేకరించి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తామన్నరు.అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు..ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**క్రీడలతో మానసిక ఉల్లాసం-ఎమ్మెల్యే దొంతి**





**వరంగల్ జిల్లా/ ఖానాపూర్ మండలం/ డిసెంబర్ 29 అక్షరం న్యూస్**

ఖానాపూర్ మండలంలోని అశోక్ నగర్ గ్రామంలో గ్రామ యువజన కాంగ్రెస్,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కలపాల్లి రవీందర్ రావు ఆధ్వర్యంలోఅమరవీరుల స్మారకర్థం ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి కబడ్డీ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ ఎల్లమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపనలో పాల్గొన్న డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి.

**హనుమకొండ/ పరకాల /డిసెంబర్ 29, అక్షరం న్యూస్.**

పరకాల మండలం కామారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ ఎల్లమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి.ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ గౌడ కులస్తులకు గ్రామ ప్రజలందరికీ ఉండాలని కోరుకోవడం జరిగింది.కామారెడ్డి పల్లె ప్రజలకు తన సహా సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొమ్మిడి మహేందర్ రెడ్డి, కాసగాని రాజ్ కుమార్,ఎదునూరి లింగయ్య, తండా కుమార్, జన్ను లింగయ్య,మాజీ సర్పంచ్ చక్రపాణి, కాసగాని సాయి కుమార్, నూటెంకి కొమురయ్య, చిర్ర భూషలు, తడుక సురేష్, దానం ఓదెలు, కొయ్యల రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన దరఖాస్తు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగపరచుకోవాలి : నడికూడ తహసిల్దార్ నాగరాజు



**హనుమకొండ/ పరకాల /డిసెంబర్ 21, అక్షరం న్యూస్.**

ప్రజా పాలన దరఖాస్తు కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నడికూడ మండల తహసిల్దార్ జి నాగరాజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రామకృష్ణాపురం, ధర్మారం గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల తహసిల్దార్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో ఈనెల 28 నుండి జనవరి 6 వరకు గృహజ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, రైతుభరోసా, రైతులు, రైతు కూలీలు అందరూ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాపాలన ఆఫీసర్లు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లావుడియ హేమా నాయక్, మండల పంచాయత్ ఆఫీసర్ ఎండీ అఫ్జల్, ఐసిడిఎస్ సూపర్వైజర్ కె శ్రీదేవి, ఏఎస్ఓ సునీత, ఐకెపి సీసీలు రాజు, కుమార్ స్వామి , ఏఈఓ పవన్, పంచాయతీ సెక్రటరీలు అంజలి, బిక్షపతి, లైన్ ఇన్స్పెక్టర్ సదానందం, ఏఎన్ఎం కరుణ,రెవిన్యూ సిబ్బంది మహేష్, రాజు, ఈశ్వరి, రాణి, ఆరోగ్యం, ప్రభాకర్, అంగన్వాడీ టీచర్స్ ,ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ అధ్యక్షతన సాధారణ సమావేశం



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 29 అక్షరం న్యూస్**

మున్సిపల్ సాధారన సమావేశంలో అంశాల ఏకగ్రీవం ఆమోదం తెలిపినట్టు మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మామత రెడ్డి తెలిపారు శుక్రవారం పురపాలక సంఘం కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశం హాలులో మున్సిపల్ చైర్ పర్సన్ డా దాసరి మమత రెడ్డి అధ్యక్షతన వైస్ చైర్ పర్సన్ నజ్మీన్ సుల్తానా మోబిన్ మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఆధ్వర్యంలో కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఏజెండాలో పొందుపరిచిన మొత్తం 33 సాధారణ అంశాలు మరియు 2 అడిషనల్ అంశాలు గాను కౌన్సిల్ సభ్యులు 35 అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది ఈసందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి కౌన్సిల్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ వైస్ చైర్ పర్సన్ నాజిమీన్ సుల్తానా మోబిన్ మేనేజర్ శివప్రసాద్ కౌన్సిలర్లు మరియు కో అప్షన్ సభ్యులు పాల్గొన్నారు

## ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలి

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-29(అక్షరం న్యూస్)**




నూతన సంవత్సర వేడుకలు ముస్తాబాద్ మండల ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలనిముస్తాబాద్ ఎస్ ఐ శేఖర్ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు ముందస్తు గా ముస్తాబాద్ మండల ప్రజలకు పోలీసు శాఖ వారి తరపున ముందస్తు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు .రోడ్ల పై నిర్లక్ష్యంగా అధిక వేగంతో, పెద్ద శబ్దాలు చేస్తూ వాహనాలు నడుపుతూ ఇతర సామాన్య జనాలకు ఇబ్బందులు కలిగే విధంగా విహరించరాదన్నారు.డిసెంబర్ 31 నాటి సాయంత్రం నుంచే డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని, మైనర్లకు వాహనాలు ఇచ్చే వాహన యజమానుల మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డి జె లకు ఎలాంటి అనుమతి లేదని,డిసెంబర్ 31 వేడుకల్లో భాగంగా .డిజె లు పెట్టి పబ్లిక్ న్యూసెన్స్ చేసిన వ్యక్తులను చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.గడిచిన సంవత్సరం నుంచి కొత్త పాఠాలు చేర్చుకొని, కొత్త ఆశలతో నూతన సంవత్సరం 2024లోకి అడుగుపెట్టాలని, వివాదాలకు తావులేకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని మండల ప్రజలను కోరారు.

## రెండోవ రోజు ప్రశాంతంగా ప్రజా పాలన కార్యక్రమం

### సందర్శించిన కాంగ్రెస్ శ్రేణులు



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-29(అక్షరం న్యూస్)**

ప్రజల కోసమే ప్రజాపాలన అనిముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు ముస్తాబాద్ మండలంలోని చీకోడ్, చిప్పలపెల్లి గ్రామాల్లో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని సందర్శించారు.ప్రజలకు తగు సూచనలు చేస్తూ అధికారులతో మాట్లాడి ప్రజా పాలనకు వస్తున్న స్పందన పైన ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చామని దాని నిలబెట్టుకుంటూ కేవలం నెల రోజులు గడవకముందే ప్రజా పాలనలోని ఆరు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టి చరిత్ర సృష్టించింది అన్నారు. ఇంతకుముందు ఉన్న ప్రభుత్వం సంవత్సరాలు గడుస్తున్న హామీలు అమలు చేయలేదని ఎద్దేవా చేశారు కాంగ్రెస్ పార్టీ పైన ప్రజలకు పూర్తి విశ్వాసం ఉన్నందునే అధికారం ఇచ్చారు అన్నారు. ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేయకుండా ప్రజల వద్దకే పాలన నిర్వహిస్తున్నము అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు ,సోషల్ మీడియా మండల అధ్యక్షులు ఎదునూరి భానుచందర్ ,చీకోడ్ గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పు రమేష్ చిప్పలపెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు జంగ బాపురెడ్డి, సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి, అన్నం శ్రీదర్ రెడ్డి, కరెడ్ల కొండల్ రెడ్డి ,జెల్ల శ్రీనివాస్ మద్దికుంట రాజేందర్ ,సారుగు రాకేశ్ ,పోతారం నవీన్ పాల్గొన్నారు.

# సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని నిర్మూలిస్తాం.

**ప్రభుత్వం నుంచి సింగరేణికి రావాల్సిన బకాయిలను ఇప్పిస్తాం.**

**ఆరు ఏరియాల్లో గెలిపించినందుకు కార్మిక లోకానికి కృతజ్ఞతలు.**

**ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్.**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబరు 29/అక్షరం న్యూస్:**

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఆరు ఏరియాల లో ఓట్లు వేసి గెలిపించిన కార్మిక లోకానికి కృతజ్ఞతలు తెలుపుతూ వెయ్యి ఓట్లతో ప్రాతినిధ్య సంఘంగా ఓడిపోవడానికి గల కారణాలు సమీక్ష చేసుకొని రాబోయే రోజుల్లో సంస్థ పరిరక్షణ కార్మికుల హక్కుల సాధన ధ్యేయంగా మొక్కవోని దీక్షతో పనిచేస్తామని కంపెనీలో రాజకీయ జోక్యాన్ని నిర్మూలించి సింగరేణికి రావలసిన ప్రభుత్వ బకాయిలను ప్రభుత్వం నుండి ఇప్పించేందుకు కృషి చేస్తామని జనక్ ప్రసాద్ అన్నారుగోదావరిఖనిలోని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూసింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో,ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలులో ప్రభుత్వంతో పోరాడి అమలుకు కృషి చేస్తామని,పదేళ్లు అధికారం లేకున్నా వెన్నంటి నిలిచి ఐ ఎన్ టి యు సి జెండా మోసిన ప్రతి కార్యకర్తకు,నాయకులకి సానుభూతిపరు లకు కృతజ్ఞతలు తెలుపుతూ కార్మికులకి,కార్యకర్తలకి ఐఎన్టీయూసీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహా రెడ్డి,సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి,ఆర్ జి-1 వైస్ ప్రెసిడెంట్ సదానందం,సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంచార్జ్ వికాస్ కుమార్ యాదవ్,ఆర్జి-3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి,సెంట్రల్ నాయకులు దేవులపల్లి రాజేందర్,కృష్ణ,మల్లికార్జున్, బ్రాంచ్ నాయకులు సాగర్,పోలు మహేష్ బాబు,బేబీ శీను, రామారావు,ఫిట్ నాయకులు దేవేంద్ర చారి,జన్ను మహేష్,గాది సంపత్,కాసు శ్రీకాంత్,సోమేశ్,రమేష్, రాజయ్య,వెంకటేశ్వర్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెండోవ రోజు ప్రజాపాలన కార్యక్రమం విజయవంతం

### హాజరైన ప్రజాప్రతినిధులు



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-29(అక్షరం న్యూస్)**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ముస్తాబాద్ మండల పరిధిలో రెండోవ రోజు ఉదయం చీకోడ్, చిప్పలపల్లి,మొట్టయి పల్లి,గోపాల్ పల్లి గ్రామాలలో 'ప్రజాపాలన' కార్యక్రమం మొదలైంది. ఉదయం నుంచే ప్రజలు దరఖాస్తులు సమర్పించుకునేందుకు బారులు తీరారు.నాయకులు, అధికారులు.. గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు., గ్రామాల్లోనూ నేతలు హుషారుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొన్ని చోట్ల బీఆర్ఎస్ నేతలు అధికారిక కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ప్రజలు మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాలతో పాటు రేషన్ కార్డులు, ఇతర అవసరాల కోసం వినతి పత్రాలు, ఫిర్యాదులు అందజేస్తున్నారు. రెండోవ రోజు ప్రశాంతంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజాపాలన కార్యక్రమం ముగిసింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జనగామ శరత్ రావు జడ్పీటీసీ గుండం నర్సయ్య.సెస్ డైరెక్టర్ సందుపట్ల ఆంజిరెడ్డి, మార్కెట్ కమిటీ చేర్మెన్ అక్కరాజు శ్రీనివాస్.ఎంపీడీఓ రమాదేవి తహసీల్దార్ గణేష్.ఆయా శాఖల అధికారులుసర్పంచ్ లు తడెపు జ్యోతి ఎల్లం.చర్లపల్లి రజిత సుధాకర్ రెడ్డి.సుజాత ఎల్లం,నరేష్.మాజీ మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ కొమ్మేట రాజ మల్లు మచెట్టి లక్ష్మణ్.ఎస్ ఐ శేఖర్ రెడ్డి ఆశాలు ఏఎన్ ఎం లు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

**వీటికే ఎక్కువ డిమాండ్..**

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో పథకాలకు ప్రవేశపెట్టినప్పటికీ ప్రజాపాలనలో మూడు అంశాల పట్ల ప్రజలకు మొగ్గుచూపుతున్నారు. వాటికే ఎక్కువగా దరఖాస్తులు అందచేశారు. వీటిల్లో ప్రజలు ఎక్కువగా ఇండ్ల కోసం దరఖాస్తు అందించారు. అదే సమయంలో పెన్షన్ల కోసం దరఖాస్తులు అందించిన వారు ఉన్నారు. ముఖ్యంగా మహిళలకు అందించే రూ. 2,500 కోసం దరఖాస్తులు అందించారు. ఇక చాలా మంది తమకు రేషన్కార్డులు కావాలని దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. ఈ ఆరు గ్యారంటీల కంటే కూడా తమకు రేషన్ కార్డులు కావాలని చాలా మంది దరఖాస్తు చేసుకున్నారు

## సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి మేనిఫెస్టోలోని హామీలు నేరవేరుస్తాం

**ఏరియా ఆసుపత్రి,డిస్పెన్సరీలో కేక్ కట్ చేసి విజయోత్సవ సంబరాలు**

**ఏఐటియుసి అధ్యక్షులు వి.సీతారామయ్య**









**మంచిర్యాలబ్యూరో,డిసెంబరు29,(అక్షరం న్యూస్):**




సింగరేణి బొగ్గు సంస్థలొ ఇటీవల కాలంలో జరిగిన ఎన్నికల్లో కార్మికుల గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీని కార్మిక సోదరులు గెలిపించిన దృష్ట్యా ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలన్నీ నెరవేరుస్తామని ఏఐటియుసి అధ్యక్షులు,వేజ్ బోర్డు సభ్యుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు.ఆ క్రమంలో చూస్తే.. సింగరేణి కాలరీస్ లోని బెల్లంపల్లి రీజియన్ ఏఐటీయుసీ మెడికల్ ఇంచార్జ్ బత్తుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ లోని ఏరియా ఆసుపత్రితో పాటు డిస్పెన్సరీలో గురువారం సాయంత్రం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆ కార్మిక సంఘం విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఆ ప్రోగ్రాంకు ముఖ్యఅతిథులుగా ఏఐటీయూసీ వేజ్ బోర్డు మెంబర్ వి.సీతారామయ్య సెంట్రల్ సెక్రటరీ అక్బర్ ఆలీ,మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సత్యనారాయణ, ఆర్కెపి బ్రాంచ్ సెక్రటరీ ఆంజనేయులు,హాస్పిటల్స్ పిట్ సెక్రెటరీలు అసిస్టెన్స్ పిట్ సెక్రెటరీలు, పాల్గొన్నారు.ఆ నేపథ్యంలోనే రామకృష్ణాపూర్ పట్టణంలోని ఏరియా హాస్పిటల్,నస్పూర్ డిస్పెన్సరీ,ఆర్కే-8 డిస్పెన్సరీ, కేకే -1డిస్పెన్సరీ లలో ఆనాడు చేపట్టిన ఏఐటీయూసీ విజయోత్సవ కార్యక్రమంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఆ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ..ఏఐటియుసి తయారు చేసిన సంబంధిత మేనిఫెస్టోను నమ్మి ఆ కార్మిక సంఘంపై నమ్మకంతొ ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించిన కార్మిక వర్గం యొక్క నమ్మకాన్ని తప్పకుండా నిలబెట్టుకుంటామని ఆయన ప్రసంగించారు.

## ప్రధానమంత్రి జన్ మన్ ద్వారా చెంచు పెంటల ప్రజల సుస్థిరమైన జీవనోపాధికి ప్రణాళికలు సిద్ధం

### జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్.

**ప్రతి చెంచు వ్యక్తికి ఆధార్ కార్డ్, ఆయుష్మాన్ భారత్ కార్డు, జన్ మన్ బ్యాంక్ అకౌంట్, కిసాన్ క్రెడిట్ కార్డుల ను అందించాలి.**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 29(అక్షరం న్యూస్)**



నాగర్ కర్నూల్ జిల్లాలోని చెంచుల జీవనోపాదులు మెరుగుపరిచేందుకు పిఎమ్ జన్జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (పిఎమ్- జన్ మన్) పథకం ద్వారా లబ్ధి చేకూరించేలా చెంచుల సుస్థిరమైన జీవనస్థితిగతుల పూర్తిస్థాయి వివరాలను సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం మన్ననూర్ ఐటిడిఏ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి చీఫ్ మేనేజర్ భాగ్యరాజ్ తో కలిసి చెంచుపెంటల స్థితిగతులు, ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ ద్వారా గృహాలు మరియు నివాసాలను సురక్షిత గృహాలు, స్వచ్ఛమైన తాగునీరు మరియు వంటి ప్రాథమిక సౌకర్యాలు పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం మరియు పోషణకు మెరుగైన ప్రాప్యత, రహదారి మరియు టెలికాం కనెక్టివిటీ మరియు స్థిరమైన జీవనోపాధి అవకాశాల 11 అంశాలపై జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.....కేంద్ర ప్రభుత్వం ద్వారా చెంచులకు సుస్థిర గృహాలు పరిశుద్ధమైన త్రాగునీరు విద్య ఆరోగ్యం పోషకాహారం రోడ్లు టెలికం కనెక్టివిటీ లాంటి 11 అంశాలను ఏర్పాటు చేసేందుకు ప్రధానమంత్రి జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం వసతులను కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రతి చెంచు చెంచు కుటుంబంలోని ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు, ఆయుష్మాన్ భారత్ కార్డు ఉండేలా చూడాలన్నారు.గిరిజన చెంచు ప్రజలు అటవీ ప్రాంతాలలోని కుటుంబాలు, ఆవాసాలను రహదారులు, టెలి కమ్యూనికేషన్లు, విద్యుత్, సురక్షిత గృహాలువంటి ప్రాథమిక సౌకర్యాలతో అనుసంధానించే ప్రణాళిక రూపొందించి భారత ప్రభుత్వానికి నివేదికలను అందించే ప్రణాళికలపై ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా చెంచు ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు, పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం, పోషణల మెరుగైన లభ్యతసహా సుస్థిర జీవనోపాధి అవకాశాలు కల్పించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. వీటితోపాటు కేంద్ర ప్రభుత్వంలోని 9 మంత్రిత్వశాఖల పరిధిలోగల 11 ప్రస్తుత కార్యక్రమాల సమన్వయంతో ఈ కార్యక్రమం అమలు చేయబడుతుందన్నారు. అందులో'పిఎంజిఎస్'వై, పిఎంజిఎవై, జల్ జీవన్ మిషన్ తదితరాలన్నిటినీ మారుమూల ఆవాసాలు వర్తింపజేసేలా కొన్ని పథకాలను అమలు చేసేలా ప్రణాళికలను రూపొందించి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. దీంతోపాటు 'పిఎంజెఎవై చెంచు ప్రజల ఆరోగ్య రక్తహీనత వ్యాధి నిర్మూలన, క్షయ నిర్మూలన, వందశాతం రోగనిరోధక టీకాలు, పిఎం సురక్షిత మాతృత్వ యోజన, పిఎం మాతృ వందన యోజన, పిఎం పోషణ్, పిఎం జన్ ధన్ యోజన తదితరాలన్నీ క్షేత్ర స్థాయిలో అమలయ్యేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.వీటికి సంబంధించిన అన్ని శాఖల అధికారులు చెంచు పెంటల్లో నివసించే చెంచు గృహాల సమగ్ర సమాచార వివరాలను సేకరించిన వాటిని సమర్పించాలని సూచించారు.చెంచు ప్రజల సుస్థిర జీవనోపాదుల కల్పనకు సమగ్ర సమాచార వివరాలను సేకరించడం పూర్తయిందని తెలిపారు.అదేవిధంగా నల్లమల అటవీ ప్రాంతంలో 20 చెంచుగుడాలు టైగర్ రిజర్వ్ జోన్ పరిధిలో ఉన్నాయని, విద్యుత్తు ఏర్పాటుకు అవకాశం లేని కారణంగా సోలార్ ద్వారా విద్యుత్ ఏర్పాటు చేయడం జరిగిందని, చెంచు గృహాల నిర్మాణాలతోపాటు మంచినీటి వసతి కల్పించడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా ముఖ్యంగా పర్యాటక కేంద్రంగా అభివృద్ధిపరిచి చెంచుల ఆర్థిక జీవనోపాధికి ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేయడం జరిగిందని తెలిపారు.విద్య వైద్యం త్రాగునీరు తదితర అంశాల పట్ల పూర్తిస్థాయిన అధ్యయనం చేసి మెరుగైన సదుపాయాల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని, అందుకు అనుగుణంగానే ప్రణాళికలను రూపొందించడం జరుగుతుందని, కలెక్టర్ ఉదయ్ కుమార్ సమావేశంలో వివరించారు.కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి చీఫ్ మేనేజర్ భాగ్యరాజ్ మాట్లాడుతూ....విద్య, వైద్యం అంగన్వాడి, విద్యుదీకరణ, మంచినీటి రహదారులు గృహ నిర్మాణం తదితర అంశాలపై ప్రణాళికలను రూపొందించి అందించాలని కోరారు.భారత ప్రభుత్వం గిరిజన ఆవాసాల ప్రజల అభ్యున్నతికై కృషి చేస్తుందని అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అధికారులు కృషి చేయాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని మీడియా సోషల్ మీడియా ద్వారా ప్రచారాలు నిర్వహించి గిరిజన ఆవాస ప్రజలను చైతన్య పరచాలని సూచించారు.ప్రధానమంత్రి జన్ జాతీయ ఆదివాసి న్యాయా అభియాన్ కరదీపికను జిల్లా కలెక్టర్ చీఫ్ మేనేజర్ భాగ్యరాజ్ చెంచు మహిళలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి, జిల్లా పీసా కోఆర్డినేటర్ లలిత, జిసిసి మేనేజర్ మన్ననూర్ ఐటిడిఏ మేనేజర్ జాఫర్ హుస్సేన్ డిపిఎం లక్ష్మయ్య, అరుణ దేవి, ఏపిడి చంద్రశేఖర్, డిపిఎంలు వెంకటేష్, సుధాకర్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాంత రావు గెలుపుతో పాషా సెట్ దర్గాలో చాదర్ సమర్పణ

**మద్నూర్ / డిసెంబర్ 29(అక్షరం న్యూస్ -కామారెడ్డి )**

బిచ్కుంద కేంద్రానికి చెందిన మైనారిటీ సీనియర్ నాయకుడు పాషా సెట్ నాగపూర్ లోని ప్రసిద్ధమైన తాజోద్దీన్ బాబా దర్గాలో చాదర్ సమర్పంచారు. పాషా సెట్ మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జుక్కల్ ఎమ్మెల్యే గా కాంత రావు గెలుపుతూ తాజోద్దీన్ బాబా దర్గాలో చాదర్ సమర్పించడం జరిగిందని తెలిపారు. జుక్కల్ నియోజక వర్గం కాంగ్రెస్ పాలన ప్రజలకు సౌకర్యాలు, సదుపాయాలు అందించడం జరుగుతుందని. ఇప్పటికే ఎమ్మెల్యే కాంత రావు జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి పై దృష్టి పెట్టడం తో విద్య, వైద్యం పై ప్రాధాన్యత అందించి ప్రజలకు సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు. మైనారిటీ వర్గాల యొక్క మిగిలిన పనులను ఎమ్మెల్యే కాంత రావు సకాలంలో పనులు పూర్తి చేసి మైనారిటీ వర్గాల అభివృద్ధి పై దృష్టి పెట్టడం జరుగుతుందని తెలిపారు. దర్గాలో ప్రత్యకంగా పాషా సెట్ రాష్ట్ర అభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రజలకు ప్రజల పాలన, శాంతియుత, అన్ని వర్గాల వారు కలిసి మెలిసి సోదరా భావంతో ఉండాలని, రాష్ట్రంలో శాంతియుత వాతావరణం ఏర్పడాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో ప్రజలు కోరుకునే పాలన విజయవంతం కావాలని కోరారు. దర్గా ప్రార్ధనలో మైనారిటీ నాయకులు పాషా సెట్, షేక్ అమన్, షేక్ షాదుల్, షేక్ అసిఫ్ కుటుంబ సభ్యులు ప్రార్ధనలో పాల్గొన్నారు.



## పోటెత్తిన ప్రజాపాలన దరఖాస్తులు

**గ్రామాల్లో సక్సెస్ గా దరఖాస్తుల స్వీకరణ...**



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 29 /అక్షరం న్యూస్ :/

ప్రజా పాలన పేరుతో నూతనంగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీల పథకాలను లబ్ధిదారులకు చేరువేసే లక్ష్యంగా సేకరిస్తున్న అభయ హస్తం ఆరు గ్యారెంటీలు పథకాలను అందుకునేందుకు రెండో రోజు రఘునాథపాలెం మండలం పడమటి తండా గ్రామ పంచాయతీ లో శుక్రవారం నిర్వహించిన సభలో పెద్ద ఎత్తున దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను అందించడానికి పోటెత్తారు. ముందుగానే ఆయా ప్రాంతంలో ఇంటింటికి దరఖాస్తులు అందించారు. సభ నిర్వహించే ప్రాంతంలో సైతం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు ఇవ్వడంతో పాటు వాటిని నింపడానికి హెల్ప్ డిస్ సెంటర్లను సైతం ఏర్పాటు చేశారు. పురుషులకు మహిళలకు వేరువేరుగా దరఖాస్తులను పూర్తి చేసేందుకు స్వీకరించటానికి కౌంటర్లు ఏర్పాటు చేసి స్వీకరించారు. మండల ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాలోత్ పద్మ పంచాయతీ కార్యదర్శి జ్యోతి పోలీస్ సిబ్బంది ఆరోగ్య సిబ్బంది ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ సర్వీస్ లోనికి ఖమ్మం ఎస్పీ విష్ణు వారియర్..



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 29/ అక్షరం న్యూస్:/

ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు వారియర్ కేంద్ర సర్వీస్ లోనికి వెళ్ళనున్నారు. నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఎస్పీగా విష్ణు వారియర్ సెంట్రల్ డిప్యూటేషన్ పై వెళ్ళనున్నారు. ఐదేళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ మేరకు విష్ణు వారియర్ ను స్టేట్ సర్వీస్ నుండి తక్షణమే రిలీవ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కేంద్రం లేఖ రాసింది.

## ప్రజలు ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి : కస్తూరి నరేందర్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 29/ అక్షరం న్యూస్ : ప్రజలు ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ అన్నారు. శుక్రవారం పెద్ద గోల్కొండ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. స్థానికులకు ఆరు గ్యారంటీల అమలుకు సంబంధించి అన్ని వివరాలు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎంపీడీవో వసంత లక్ష్మి, గ్రామ సర్పంచ్ లక్ష్మయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## బీజేఎంసీ 7వ వార్డ్ లో ప్రజా పాలన





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 29/ అక్షరం న్యూస్ : అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7 వ వార్డ్ లో పీఎన్‌టీ కాలనీ లో ప్రజా పాలన లో భాగంగా వార్డు సభా కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వివిధ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను తీసుకోవడం వివరించారు. అనంతరం బీజేఎంసీ పరిధిలోని 7 వ వార్డ్ లోని మస్జీద్- -ఎ-అలంగిర్, బస్తి దవాఖాన వద్ద ఏర్పాటు చేసిన ప్రజా పాలనలో భాగంగా వార్డ్ సభ కార్యక్రమానికి మేయర్ బి.జె.ఎం.సి. బుర్ర మహేందర్ గౌడ్ తో కలిసి కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శరత్ చంద్ర, శ్రీనివాస్, ఆర్.డి.ఎం.ఏ, ఏ.ఈ.ఈ. రాజ్ కుమార్, బిల్ కలెక్టరు ఇమ్రాన్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు మంత్రుల పర్యవేక్షణలో

# ప్రజాపాలన కార్యక్రమం




ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 29 /అక్షరం న్యూస్ :/

ప్రజా పరిపాలన ప్రజల చెంతకు చేరేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అర్హులైన ప్రతి ఒక్కరికి సోనియాగాంధీ ఇచ్చిన 6 గ్యారంటీల పథకాలు అమలు చేసేందుకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఇందుకు అనుగుణంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మొత్తం 10 నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ప్రజా పరిపాలన పకడ్బందీగా అమలు చేసేందుకు మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో అన్నివసతులు అందుబాటులో ఉంచారు. ఒక్కొక్క నియోజకవర్గానికి స్పెషల్ అధికారులను నియమించారు.

### ఒకే దరఖాస్తు తో....

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభయ హస్తం పథకాలను ఒకే దరఖాస్తు ద్వారా సమస్యలకు పరిష్కారం కానుంది. అభయ హస్తం పథకంలో మహాలక్ష్మి గృహ జ్యోతి యువ వికాసం ఇందిరమ్మ ఇల్లు చేయూత రైతు భరోసా లాంటి పథకాలను అర్హులైన వారికి అమలు చేసేందుకు ఈనెల 28 గురువారం నుంచి జనవరి 6 తేదీ వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజకవర్గాల్లో దరఖాస్తుల స్వీకరించేందుకు ముగ్గలు ముగ్గరు మంత్రుల సూచనల మేరకు జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఐదు నియోజకవర్గాలో ని 23 మండలాలు 481 గ్రామపంచాయతీలు నాలుగు మున్సిపాలిటీలోని ప్రజా పాలన కొరకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తుల స్వీకరించినందుకు జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఖమ్మం జిల్లాలోని ఐదు నియోజకవర్గంలోని 21 మండలాల్లో నాలుగు మున్సిపాలిటీలో 115 ప్రాంతాలలో ప్రజాపాలన నిర్వహించేందుకు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో ఒక్కొక్క నియోజకవర్గాన్ని ఒక స్పెషల్ ఆఫీసర్ నియమించారు. ఈ స్పెషల్ ఆఫీసర్లు వారి వారి నియోజకవర్గాల్లో జరుగుతున్న ప్రజాపాలనను పరిశీలిస్తారు. ప్రజాపాలన సభలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేశారు







### దరఖాస్తు స్వీకరణ ఇలా...

ప్రజాపాలనకు వచ్చే దరఖాస్తులు పూరించిన తర్వాత ఆధార్ కార్డ్ రేషన్ కార్డ్ జత చేసి కౌంటలో అధికారులకు ఇవ్వాలి. వారు దరఖాస్తు తీసుకున్న తర్వాత దరఖాస్ దారిని ముట్టినట్టు రసీదు ఇస్తారు. ప్రజా పాలన వచ్చిన దరఖాస్తులను పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ రూపొందించిన ఆన్లైన్లో సాఫ్ట్ వేర్ లో పొందుపరుస్తారు తర్వాత అధికారులుదరఖాస్తు వెరిఫికేషన్ చేస్తారు. వెరిఫికేషన్ లో అర్హులైన వారిని గుర్తించి ఆరు అభయస్తం పథకాలను అమలు చేస్తారు. వెరిఫికేషన్ లో పథకాలు రాని దరఖాస్తుదారునికి ఎందుకు రాలేదో అనే సమాచారాన్ని వారికి మెసేజ్ ద్వారా పంపిస్తారు.

### ముగ్గురు మంత్రుల పర్యవేక్షణ.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నియోజకవర్గాలో ప్రజా పాలన లో వచ్చే దరఖాస్తులను పగడ్బందీగా అమలు చేసేందుకు రాష్ట్ర ముగ్గురు మంత్రులు పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే దఫలవారీగా ఉమ్మడి జిల్లా అధికారులతో సన్నాహక సమస్యలు నిర్వహించి పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ రాజ్యం సోనియాగాంధీ ఇచ్చిన హామీలను పగడ్బందీగా అమలు చేసే విధంగా అధికారులు కృషి చేయాలని ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయసహకార మార్కెటింగ్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్లకు పలు సూచన చేశారు.

## ఆరు గ్యారెంటీనకు కాంగ్రెస్ ప్రభుత్వం చట్టబద్ధం పరకాల ఎమ్మెల్యే. రేవూరి. ప్రకాష్ రెడ్డి





వరంగల్ జిల్లా/ పరకాల నియోజకవర్గం/ గీసుకొండ మండలం / అక్షరం న్యూస్ :ఆరు గ్యారెంటీల కు చట్టబద్ధత కల్పిస్తూ సంతకం చేయడం జరిగిందని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అణగారిన వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నాడు.గీసుకొండ మండలం రాంపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని శుక్రవారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించాడు. దరఖాస్తుల స్వీకరణకు ప్రజలకు అందిస్తున్న సేవలను ఏర్పాట్లను పరిశీలించాడు.అనంతరం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ఆరు గ్యారెంటీలలో రెండు హామీలైన మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఫ్రీ బస్సు సౌకర్యం, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ ఉచిత సేవలు పథకం అమలు చేయడం జరిగినదని అన్నాడు. 6 గ్యారంటీలలో మిగిలినవి అమలు చేసేందుకు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి ప్రాథమికంగా సమాచారాన్ని అధికారులు సేకరించడం జరుగుతుందని అంచలంచలుగా 100 రోజులలో ప్రారంభించి అమలు చేసి తీరుతామని అన్నాడు.కొందరు రాజకీయ ఆలోచనతో ఎప్పుడు ప్రారంభిస్తారు అని ఇచ్చేయండని ప్రజలు అపోహలకు గురి చేస్తున్నారని అన్నాడు.200 యూనిట్ల లోపు కరెంటు వాడుకున్న వినియోగదారులకు ఉచిత కరెంటు పథకం అమలు చేస్తామని దళిత గిరిజన వాడలలో కరెంటు మీటర్లు లేవని ఆందోళన చెందవద్దని అవసరం అయితే మీటర్లు ఇప్పించి ఉచిత కరెంటు పథకం అమలు చేసి తీరుతావని అర్హతలు ఉన్న ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎవరు అధైర్యపడవద్దని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలుప్జలు తదితరులు పాల్గొన్నారు.

## బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి సంగ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు

**బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు అశ్వ మరెప్ప**



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్29/అక్షరం న్యూస్:- మండల పరిధిలో బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి సంగ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని నా జాతి నిర్మాణకై ప్రతి రోజు నిరంతరం నేను కృషి చేస్తున్నాను విద్యా, రాజకీయ,మన జాతి ముందుండి నడిచే విదంగా అందరం కూడా కలిసి కట్టుగా ఉండాలని బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి సంగ తరుపున కృతజ్ఞతలు అని నేడు 21 సంవత్సరాలు పూర్తిచేసుకుని 22 సంవత్సరాలలోకి అడుగుపెడుతున్న తరుణంలో బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి సంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా అంబేద్కర్ విగ్రహం దగ్గర నేడు ఉదయం 8 గంటలకి అన్ని మండలాల అన్ని గ్రామాలలో ఉన్న బేడ బుడగ జంగాలు ప్రతి ఒక్కరు హాజరవ్వాలని పేరుపేరునా కోరారు. ఈ కార్యక్రమాని విజవంతం చేయాలని బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు అయిజ అశ్వ మారెప్ప ఒక ప్రకటన పేర్కొన్నారు.

## బండలాగుడు పోటీలు నిర్వహించిన వారిపై కేసు..జిల్లా ఎస్పీ రితిరాజ్



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్29/అక్షరం న్యూస్:-మండల పరిధిలో బండలాగుడు పోటీలు నిర్వహించిన వారిపై కేసు ఎస్పీ రితిరాజ్. అనంతరం గద్వాల జిల్లా మల్దకల్ తిమ్మప్ప జాతరలో 144 సెక్షన్ ఉత్తర్వులను ఉల్లంఘించిన 32 మందిపై మల్దకల్ పీఎస్ లో కేసు నమోదు చేసినట్లు గద్వాల ఎస్పీ రితిరాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు ఉల్లంఘించి బండలాగుడు పోటీలు నిర్వహించిన 23 మంది, రోడ్డుపై ధర్నా చేసి ప్రజాశాంతికి భంగం కలిగించిన మరో 9 మందిపై కేసు నమోదు చేశామన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు

## దుకాణాల్లో మద్యం పట్టివేత



రాజన్న సిరిసిల్ల బ్యూరో/డిసెంబర్-29(అక్షరం న్యూస్)

రాజన్న సిరిసిల్ల మునిసిపల్ పరిధిలోని చంద్రం పేట గ్రామంలో శుక్రవారం అనధికారికంగా మద్యం అమ్ముతున్న దుకాణాలపై కొరడా జులిపించారు దుకాణలలో పోలీసులు ఆకస్మిక తనిఖీ చేసి అక్రమంగా నిల్వ ఉంచిన39 మద్యం బాటిళ్లు పట్టుకున్నట్లు ఎస్సై మల్లేశం తెలిపారు. ఇరువురి వద్ద నుండి 39 బీర్ బాటిళ్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు

## బెల్టు షాపుల పై పోలీసుల ఆకస్మిక తనిఖీలు

- **10 వేయిల మద్యం పట్టివేత**

సిరిసిల్ల, 19 డిసెంబర్ 2023(అక్షరం న్యూస్): అక్రమంగా మద్యం అమ్ముతున్న బెల్టు షాపుల పై శుక్రవారం సిరిసిల్ల టౌన్ ఎస్సైలు మల్లేశం, శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో మెరుపు దాడి చేశారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని చంద్రంపేటలో మద్యం విక్రయిస్తున్న బెల్టు షాపుల పై సిరిసిల్ల పోలీసు దాడులు నిర్వహించి దాదాపు రూ. 10 మద్యం పట్టుకున్నారు. పట్టుకున్న మద్యన్ని పట్టణ స్టేషన్ తరలించారు. బెల్టు షాపుల నిర్వహకులు ఇద్దరి పై కేసు నమోదు చేసినట్లు సీఐ ఉపేందర్ తెలిపారు.

## ఉప ముఖ్యమంత్రి పి.ఏ గా టి.శ్రీనివాస రావు...



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 29 /అక్షరం న్యూస్ :/

తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సిఎం ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పి. ఏ గా తక్కెళ్లపల్లి శ్రీనివాస్ రావును నియమిస్తూ ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో భట్టి విక్రమార్క సిఎల్పీ నేత గా ఉన్న సమయంలోను శ్రీనివాస్ రావు పి ఏ గా పని చేశారు. విధుల పట్ల శ్రీనివాసరావు నిబద్ధతను పనితీరును మెచ్చిన భట్టి విక్రమార్క తిరిగి శ్రీనివాస రావును పి.ఏ గా నియమించుకున్నారు.

ఈ సందర్భంగా పిఏగా నియమితులైన శ్రీనివాస రావు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు.

## నిమ్మగడ్డ పరామర్శ



వరంగల్ జిల్లా /సంగెం /డిసెంబర్ 29/అక్షరం న్యూస్

సంగెం మండలం కుంటపల్లి, మొ%శీ%ద్రాయి,గొల్లపల్లి గ్రామాలలో ఇటీవలే మృతి చెందిన భారాస కార్యకర్తల కుటుంబాలను రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షులు పసునూరి సారంగపాణి, వైస్ ఎంపిపి బుక్క మల్లయ్య, సొసైటీ చైర్మన్ వేల్పుల కుమార్ యాదవ్,మండల సర్పంచులు ఫోరం అధ్యక్షులు గుండేటి బాబు,వివిధ గ్రామాల సర్పంచులు కిషోర్ యాదవ్, గోవర్ధన్, వెంకటయ్య యాదవ్, చత్రు నాయక్, అనిల్,అశోక్, ఎంపిటిసి మొగిలి గ్రామ పార్టీ అధ్యక్షులు పురం శ్రీనివాస్, బొంధ్య నాయక్, నాయకులు కడ్డురి సంపత్,సదయ్య, బుచ్చిరెడ్డి,నరేష్ యూత్ అధ్యక్షులు పెండ్లి పురుషోత్తం,యూత్ నాయకులు తోట ప్రభాకర్,చిర్ర సాంబరాజు, వెంకటేష్,గోవర్దన్, రాజేష్,ప్రవీణ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు..

## న్యూ ఇయర్ వేడుకలపై ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఆంక్షలు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /డిసెంబర్ 29/ అక్షరం న్యూస్ : రెండు రోజుల్లో 2023వ సంవత్సరం ముగిసిపోనుంది. కొత్త ఏడాదికి 2024కు గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పడానికి భద్రాచలం ప్రజలు సమాయాత్తమౌతున్నారు. ఈ సందర్భంగా భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ శుక్రవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. న్యూ ఇయర్ వేడుకలపై భద్రాచలం పోలీసులు కొన్ని ఆంక్షలు విధించినట్లు ఆయన తెలిపారు. డిసెంబర్ 31న రాత్రి ఒంటి గంట వరకు మాత్రమే కొత్త ఏడాది వేడుకలు జరుపుకోవాలని, న్యూ ఇయర్ కు సంబంధించిన ఏదైనా కార్యక్రమం జరుపుకునేవారు ముందుగా పోలీసుల వద్ద పర్మిషన్ తీసుకోవాలని నిర్వాహకులకు భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ హెచ్చరించారు . ప్రతి కార్యక్రమం కూడా సీసీ కెమరాల పర్యవేక్షణ లోనే తప్పనిసరిగా జరగాలని ఆయన అన్నారు. మోటార్ బైక్‌ల సైలెన్సర్ తీసి వేసి ఆధిక శబ్ధం వచ్చేలా రోడ్లపై ప్రయాణించరాదని , మద్యం సేవించి రోడ్లపై ప్రయాణించరాదని , వాహనాలపై అధిక వేగంతో, ప్రమాదకరమైన డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.మహిళలపై ఎలాంటి వేధింపులకు పాల్పడకుండా నిరోధించడానికి భద్రాచలం పోలీసు యంత్రాంగం అందుబాటులో ఉంటారాని తెలిపారు. వైన్ షాపులు నిర్దేశిత సమయంలోగా మూసివేయాల్సి ఉంటుందని, మైనర్లకు మద్యం విక్రయించే దుకాణాల పై కఠిన చర్యలు తీసుకుంటాం అని ఏఎస్పీ పరితోష్ పంకజ్ హెచ్చరించారు.డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహిస్తామని, మద్యం మత్తులో వాహనాలను నడిపే వారు, మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని, యువత పై ప్రత్యేక నిఘా ఉంచుతామని ఆయన తెలిపారు. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా అన్ని చర్యలను తీసుకుంటున్నామని, ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని సూచించారు. పెట్రోలింగ్ ముమ్మరం చేస్తామని ఆయన వివరించారు. ఈ నిబందనలు పాటించని వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. పోలీసులు తెలియజేసిన నిభందనలు పాటిస్తూ న్యూ ఇయర్ వేడుకలు అందరూ సంతోషంతో జరుపుకోవాలని ప్రజలకు భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ విజ్ఞప్తి చేశారు.

# నెహ్రూ కప్‌లో కొత్తగూడెం, భద్రాచలం, పాల్వంచ జట్ల గెలుపు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 29 /అక్షరం న్యూస్ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో జరుగుతున్న 28వ నెహ్రూ కప్ తాళ్లూరి భారతీదేవి స్మారక అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్లో శుక్రవారం జరిగిన మ్యాచ్లో ల్లో న్యూ స్టార్( కొత్తగూడెం), బెస్ట్ క్రికెట్ అకాడమీ ( భద్రాచలం ),చెజింగ్ లేవన్ పాల్వంచ జట్లు గెలుపొందాయి. ఉదయం జరిగిన మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఎస్ ఆర్ లెవెన్ జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 87 పరుగులు చేశారు. జట్టులోని సుమంత్ ఆరు ఫోర్లతో 36 పరుగులు సాధించాడు. 88 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన న్యూ స్టార్స్ జట్టు కేవలం పది ఓవర్ల లో మూడు వికెట్లు కోల్పోయి 91 పరుగులు చేసి విజయం సాధించారు. న్యూ స్టార్స్ జట్టు లోని యుగంధర్ 34 బంతుల్లో 5 సిక్స్ లు,3 ఫోర్ ల సాయంతో 50 పరుగులు సాధించాడు. నిశాంత్ 16 పరుగులు చేశాడు.ఈ మ్యాచ్లో 50 యుగంధర్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ప్రముఖ వ్యాపారవేత్త కే.ఎన్.ఆర్ మార్ట్ వ్యవస్థాపకులు నాగరాజు అందించారు.మధ్యాహ్నం జరిగిన రెండో మ్యాచ్లో ఏ.ఎన్. సి లెవెన్ జట్టుపై బెస్ట్ క్రికెట్ అకాడమీ జట్టు గెలుపొందింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఏ ఎన్ సి జట్టు 15 ఓవర్లలో 65 పరుగులు చేశారు.బెస్ట్ క్రికెట్ అకాడమీ కేవలం 10.3 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 66 పరుగులు చేసి విజయం సాధించింది. ఈ జట్టులోని అమిగోత్ 38, ఆర్యన్ 11 పరుగులు సాధించారు. ఈ మ్యాచ్ లో మూడు వికెట్లు తీసిన నాగి కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ఆర్.కె షాపింగ్ మాల్ వ్యవస్థాపకులు దొడ్డిపట్ల కోటేశ్వరరావు, బ్లడ్ డొనేషన్ సభ్యులు జిందా లు అందజేశారు. సాయంత్రం జరిగిన మూడో మ్యాచ్లో ప్రతాప్ లెవెన్ జట్టుపై చేజింగ్ లెవెల్ పాల్వంచ జట్టు గెలుపొందింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ప్రతాప్ లెవెన్ జట్టు 15 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 76 పరుగులు చేశారు. 77 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన చేజింగ్ లెవెల్ పాల్వంచ జట్టు కేవలం 7.4 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. ఈ చెట్టులోని ఈశ్వర్ 19 బంతుల్లో 34 పరుగులు, ప్రవీణ్ 14 పరుగులు చేశారు. మేన్ ది మ్యాచ్ గా ఎంపికైన ఈశ్వర్ కునెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమళ్ళ బాలయోగి మెమెంటో ను అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, ప్రధాన కార్యదర్శి మడిపల్లి నాగార్జున, కన్వీనర్ ఎస్ కే సలీం, ట్రెజరర్ కుంచాల సదానందం, గౌరవ సలహాదారులు ఎస్కే అజీమ్, తిరుమలరావు,సహాయ కార్యదర్శులు బి.చందు,కావూరి గోపి, పాషా తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ లో సత్తా చాటుతున్న లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థిని భాగ్యశ్రీ

**అభినందించిన మాగంటి రమేష్ బాబు**

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 29/ అక్షరం న్యూస్ : పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అభ్యసిస్తున్న భాగ్యశ్రీ విద్యతో పాటు క్రికెట్లో కూడా సత్తా చాటి రాణిస్తుంది. తన బ్యాటింగ్ నైపుణ్యంతో జిల్లా స్థాయిలో ప్రతిభ కనపరిచి తెలంగాణ స్టేట్ ఎస్జిఎఫ్ ఉమెన్స్ అండర్ 17 టీం కి సెలెక్ట్ అయినా భాగ్యశ్రీని లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్ మాగంటి రమేష్ బాబు కళాశాల ఆవరణలో శుక్రవారం నాడు అభినందించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న కలను గుర్తించి ప్రోత్సహిస్తే ఆ విద్యార్థులు తప్పక విజయం సాధిస్తారని అన్నారు. లిటిల్ ఫ్లవర్స్ లో విద్యను అభ్యసిస్తున్న భాగ్యశ్రీ క్రికెట్లో సత్తా చాటి భద్రాచలం డివిజన్ పేరుని రాష్ట్రవ్యాప్తంగా మారుమోగేలాగా చేసిందని కొనియాడారు. భాగ్యశ్రీ జీవితంలో మరెన్నో విజయాలు సాధించి సమాజంలో ప్రత్యేక గుర్తింపును పొందాలని ఆకాంక్షించారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో విద్యుత్ తో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యతిస్తూ ప్రోత్సహిస్తున్నామని గుర్తు చేశారు. గతంలో కూడా లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు అనేక రంగాలలో ప్రతిభను ఘనపరిచి భద్రాచలం ఏజెన్సీ పేరును రాష్ట్రవ్యాప్తంగా వినిపించేలాగా కృషి చేశారని అన్నారు. భాగ్యశ్రీ కి భవిష్యత్తులో అన్ని రకాలుగా లిటిల్ విద్యాసంస్థలు సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. భాగ్యశ్రీని క్రీడల్లో ప్రోత్సహిస్తున్న తన తల్లిదండ్రులను రమేష్ బాబు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ



అభినందన కార్యక్రమంలో భాగ్యశ్రీ తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు నీ ఘనంగా సన్మానించిన ఆర్థోపెడిక్ డాక్టర్ గురుతేజ్



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 29/ అక్షరం న్యూస్ :**

ముంబైలో ఈనెల 21 నుంచి 25 వరకు జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పథకం సాధించిన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు గాలి రామ్మోహన్ రావు ని, పట్టణంలోనే ప్రముఖ మీమ్స్ హాస్పటల్ కు చెందిన ఆర్థోపెడిక్ డాక్టర్ గురుతేజ్ ఈరోజు సిటీ స్టైల్ జిమ్ సెంటర్లో సిటీ స్టైల్ జిమ్ సభ్యుల సమక్షంలో ఘనంగా సాలువాతో సత్కరించి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ గురుతేజ గారు మాట్లాడుతూ గాలి రామ్మోహన్ రావు ఇంటర్నేషనల్ పోటీలో కూడా వెళ్లి అక్కడ కూడా విజయం సాధించాలని తెలిపారు . అట్లానే ఆయనకు శిక్షణ ఇచ్చినటువంటి జిమ్ కోచ్ జీవీ రామిరెడ్డి నీ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేషనల్ పవర్ లిఫ్టర్ ( మహంతి వెంకటకృష్ణాజీ ), గుగులోతు శోభ నాయక్, ( ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ ), ఓంశాంతి జ్యువెలర్స్ అధినేత పసగడ రాజేష్, మరియు సిటీ స్టైల్ జిమ్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని అభినందించడం జరిగింది.

# పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**






హన్మకొండ జిల్లా / పశ్చిమ నియోజకవర్గం / అక్షరం న్యూస్:అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే 6 గ్యారంటీ స్కీమ్ లను అమలు చేస్తామని వాగ్దానం చేసిన నేపథ్యంలో ప్రజా పాలన పేరుతో లబ్దిదారుల నుండి ప్రజాలపాలన దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని హన్మకొండ 6 వ డివిజన్ లో కుమారపల్లి మార్కెట్ వాటర్ ట్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించాడు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లడుతూ కాంగ్రెస్ పరభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వమని, వారి ఆకాంక్షలను నెరవేర్చే ప్రభుత్వమని, గతంలో మాదిరిగా ఇష్టారాజ్య పరిపాలన కుదరదు ఆర్థిక క్రమశిక్షణతో రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించాల్సిన బాధ్యత మాపై ఉంది. అధికార యంత్రాంగమంత సమన్వయంతో పని చేసి సహకరించాలని అన్నాడు.ప్రజలకు ఏ ఇబ్బందులు ఉన్న ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, ప్రతి సమస్యపై స్పందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని భరోసా ఇవ్వడం జరిగింది.

అనంతరం విష్ణు ప్రియ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం లో మాట్లాడుతూ... నా గెలుపుకు సహకరించిన కార్యకర్తలు బూత్ ఏజెంట్స్ ప్రజలు ముఖ్య నాయకులందరికీ నా శిరస్సు వహించి కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాను. కార్యకర్తలు క్రమశిక్షగా ఉంటూ నా గెలుపు కోసం పార్టీ కోసం కష్టపడ్డారు వారందరికీ నేను ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను. నేను గతంలోనే చెప్పడం జరిగింది బూత్ లో ఎక్కువ ఓట్లు సాధించిన వారికి బహుమతి ఇస్తానని చెప్పడం జరిగింది. అదేవిధంగా డివిజన్ వారిగా సార్ట్ అవుట్ చేసి బూత్ లో మెజారిటి తీసుకు రావడానికి కృషి చేసిన వారికి బహుమతి ఇవ్వడం జరుగుతుంది. కార్యకర్తలను నేను ఎప్పుడు కంటికి రెప్పల కాపాడుకుంటాను. ఏ కష్టం వచ్చిన మీకు అందుబాటులో ఉంటానని అన్నాడు.ప్రజాపాలన అప్లికేషనలుకా బిఆర్ఎస్ కార్పొరేటర్లు ఉన్న డివిజన్ లో ప్రజలకు చేరకుండా కార్పొరేటర్లు తమ పార్టీ కార్యకర్తలకు అందించడం జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ తీసుకు వచ్చినపథకాలను వారు వాడుకోవడం జరుగుతుంది. సోమ్మొక్కడిది సోకొక్కడిది లాగా చేస్తున్నారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వంలో కుల మతాతలకతీతంగా, రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అందివ్వడం జరిగింది. కాని బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం తమ అనుచరులకు, అనసుయులకు దళిత బందు బిసి బందు మైనారిటీ బందు పథకాలు ఇవ్వడం కొన్ని రోజుల తర్వాత అవి క్లోజ్ చేయడం జరుగుతుంది. కాని కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చింది అంటే అది నిలబెట్టుకుంటుంది, ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడగానె 6 గ్యారంటి స్కీం లను అమలు చేసామని అన్నాడు.టిపిసిసి ప్రధాన కార్యదర్శి దొమ్మాటి సాంబయ్య, కూచన రవళి, కార్పోరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, పోతుల శ్రీమాన్, సయ్యద్ విజయశ్రీ రజాలి, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, టిపిసిసి కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, డిప్యూటీ మేయర్ టి. అశోక్ రావు, తౌటం రవీందర్, మాజీ కార్పో రేటర్లు ఎ. నాగరాజు, అబూబాకర్, గుంటి కుమార్, సుంచు అశోక్, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్, జిల్లా మహిళా కాంగ్రెస్ చైర్మన్ బంక సరళ యాదవ్, నసీం జహాన్, టిపిసిసి. ఎస్.సి. డిపార్టుమెంటు ప్రధాన కార్యదర్శి ఎం.పి. ఆనంద్, టిపిసిసి ఒబిసి డిపార్టుమెంటు కార్యదర్శి పులి రాజు, మైనారిటీ డిపార్టుమెంటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రహీమున్నిసా బేగం, అల్ ఇండియా ఎస్.సి. డిపార్ట్మెంట్ కో–ఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్, జిల్లా ఎస్.సి. డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ రామకృష్ణ, జిల్లా సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ కేతిడి దీపక్ రెడ్డి, జిల్లా డాక్టర్ సెల్ చైర్మన్ డాక్టర్ శ్రవణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులూ బండారు జనార్ధన్, నల్ల సత్యనారాయణ, మహమ్మద్ అంకుష్, ఎం.వి.రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ సిటు కొమ్మూరికి కేటాయించాలి...

- **కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల బాల్ రెడ్డి.**



బచ్చన్నపేట/డిసెంబర్29/అక్షరం న్యూస్:

భువనగిరి ఎంపీ సీటును జనగామ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డికి కేటాయిం చాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల బాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో జనగామ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని అన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యేగా ఉన్న కొమ్మూరి ప్రతాపరెడ్డి నియోజకవర్గ ప్రజలకు సాగు నీరు అందించే దిశగా ప్రాజెక్టు నిర్మాణాలు చేపట్టారన్నారు. ఎంపీ టికెట్ ఇస్తే కొమ్మూరి గెలుపు ఖాయమన్నారు. తద్వారా జనగామ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుం దన్నారు. నియోజకవర్గ ప్రజలనుండి కొమ్మూరి భారీ స్పందన లభిస్తున్నట్లు పేర్కొన్నారు.


# తెలంగాణ 'ప్రజాభవన్' ఘటనలో కొత్త కోణం




హైదరాబాద్, డిసెంబర్ 29/అక్షరం న్యూస్:

హైదరాబాద్ బేగంపేట లోని ప్రజాభవన్ వద్ద ఈ నెల 23న జరిగిన ర్యాష్ డ్రైవింగ్ కేసులో.. ప్రధాన నిందితుడు సాహిల్‌ను తప్పించి మరొకరిని నింది తుడిగా చేర్చిన సంగతి తెలిసిందే. అయితే.. ఇందులో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ తనయుడిని ఎలా తప్పించారనే విషయం తాజాగా వెలుగు చూసింది. ప్రమాదం జరిగిన రోజున రాత్రి డ్యూటీలో ఉన్న ఇన్‌స్పెక్టర్ దుర్గారావు.. ఘటనాస్థలం నుంచి సాహిల్‌ను కారులో పంజాగుట్ట ఠాణాకు తీసుకొ చ్చారు. కానిస్టేబుల్‌కు అప్పగించి, పక్కనే ఉన్న ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు బ్రీత్ఎనలైజర్ పరీక్ష కోసం పంపారు. ఈక్రమంలో నిందితుడు తప్పించుకొని, అప్పటికే బయటున్న కారులో ఇంటికి వెళ్లాడు. తమ డ్రైవర్‌ను తన స్థానంలో పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు పంపాడు. అతడితో ప్రమాద సమయంలో తానే కారు నడిపినట్టు వాంగ్మూలం ఇప్పించేలా పురిగొల్పాడు. విషయం సామాజిక మాధ్యమాల ద్వారా వెలుగు చూశాక కూడా ఉన్నతాధికారులకు ఇన్‌స్పెక్టర్ అసలు విషయం చెప్పకుండా గోప్య త పాటించినట్టు తేలింది. నిందితుడు తప్పించుకొని ముంబయికి, అక్కడి నుంచి దుబాయ్ పారిపో యేందుకు సహకరించినట్టు అధికారులు అంచనాకు వచ్చారు. దర్యాప్తును పక్కదారి పట్టించడంలో ఇన్‌స్పెక్టర్ కీలకంగా వ్యవహరించినట్టు పంజాగుట్ట ఠాణా సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారాలు సేకరిం చారు. ఉద్దేశపూర్వకంగానే చేసినట్టు గుర్తించాకనే.. ఇన్‌స్పెక్టర్ దుర్గారావును సస్పెండ్ చేసినట్టు స మాచారం. ఈవ్యవహారంలో ఎవరెవరి ప్రమేయం ఉందనే విషయమై ఆరా తీస్తున్నారు.

# తెలంగాణలో కరోనా తాజా కేసుల ఎన్ని?



హైదరాబాద్ , డిసెంబర్ 29/అక్షరం న్యూస్:

కరోనా కొత్త వేరియంట్ జేఎన్.1 తో కేసులు పెరుగు తుండటంతో యావత్తు దేశం అప్రమత్తమైన విషయం తెలిసిందే. ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న సమయంలో తెలంగాణ ప్రభుత్వం మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోంది.. మొన్నటి వరకు కరోనా కేసుల వివరాలతో కూడిన రోజువారీ బులిటిన్‌ను విడుదల చేసిన వైద్యారోగ్యశాఖ రెండు రో జులుగా బులిటిన్‌ను నిలిపివేసింది. రాష్ట్రవ్యాప్తంగా రోజూ 10 నుం చి 12 కేసులు నమోదయ్యా యి. అందులో 90 శాతం కేసులు గ్రేటర్ పరిధిలోవే. అనారోగ్యంతో ఉస్మానియా జనరల్ హాస్పిట ల్‌లో చేరిన ఐదుగురు రోగులకు కరోనా పాజిటివ్ నిర్ధారణ కాగా, వారిలో ఇద్దరు మృతిచెందారు. మరుసటి రోజు బులెటిన్‌ను నిలిపివేశారు. పొరుగున ఉన్న మహారాష్ట్రలో గురువారం ఒక్కరోజే 87 కేసులు నమోదై, రెండు మరణాలు సంభవించాయి. ఇలాంటి సమయంలో రాష్ట్రంలో కొవిడ్ తాజా కేసుల సమాచారం ఇవ్వకపోవటంపై విమర్శలు వినిపిస్తున్నాయి.

# గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యమే లక్ష్యం

**డిప్యూటీ కమిషనర్ డాక్టర్ సుశీల్ విమల్.**



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 29, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ మండలంలోని నీరుకుల్ల గ్రామంలో మన సంకల్పం వికాసిత భారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర బృందం శుక్రవారం రోజు సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతా శిశు ఆరోగ్య రక్షణ ప్రాధాన్యత క్రమంతో పాటు ప్రతి వ్యక్తికి మెరుగైన వైద్య సౌకర్యాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. టీబీ రోగులకు గుర్తించడంతోపాటు వారికి మెరుగైన వైద్య సేవలు అందించి, నయం చేయడంతో పాటు పౌష్టికారానికి నెలకు రూ.500 ప్రోత్సాహాన్ని అందిస్తుందని, తెలిపారు.వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు అంటూ వ్యాధులు రాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఎన్సీడీలో బీపీ, షుగర్ ,క్యాన్సర్ వ్యాధులను గుర్తించడానికి ఏలా పరిగణిస్తారని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆబా కార్డు ప్రతి ఒక్కరికి ఉండడంవల్ల రూ. 5 లక్షల వైద్య ఆరోగ్య సేవలు ఆ కార్డుపై కేంద్ర ప్రభుత్వం అందించే అవకాశం ఉందని , ప్రజలు వినియోగించు కోవాలని కోరారు. సంక్రమిత, అసంక్రమిత వ్యాధుల పట్ల వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వైద్యులు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందించడం సంతోషదగ్గ విషయమన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది అధికారుల పనితీరును వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్యని, ఎన్ సి డి పిఓలు డాక్టర్ సుధాకర్ రెడ్డి ఎన్ ఎన్ సి డి పి ఓ మధుకర్ రెడ్డి గర్రెపల్లి పీ.హెచ్ సీ డాక్టర్. అనుదీప్ పిడిఎన్ఓ డాక్టర్ ఫర్హా మక్నున్, సర్పంచ్ విజేందర్ గౌడ్ కార్యదర్శి సురేందర్ రావు, టీబీ సూపర్వైజర్ సురేందర్ పీహెచ్ఎన్ సౌందర్య ఏఎన్ఎంలు కవిత, భారతి ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.


# ఖైదీలకు సంతానోత్పత్తి హక్కుంది: ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ, డిసెంబర్ 29 అక్షరం న్యూస్.



తమ వంశాన్ని నిలబెట్టుకునే హక్కు ఖైదీలకూ ఉంటుందని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. హత్య కేసులో జీవిత ఖైదు శిక్షను అనుభవిస్తున్న వ్యక్తికి నాలుగు వారాల పాటు పెరోల్ మంజూరు చేసింది. తన భర్త ద్వారా సంతానాన్ని పొందే అవకాశం కల్పిం చాలన్న అతని భార్య అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుంటూ కోర్టు ఈ మేరకు తీర్పు వెలువరిం చింది. భార్య వయసు 38 ఏళ్లు, భర్త వయసు 41 ఏళ్లను ప్రస్తావిస్తూ....శిక్షా కాలం పూర్తయ్యాక ఆ దంపతులకు సంతానాన్ని పొందే వయసు మీరిపోతుందని, వయోభారం వారి ఉమ్మడి ఆకాంక్షకు అవరోధంగా మారుతుందని జస్టిస్ స్వర్ణ కాంత శర్మ అభిప్రాయపడ్డారు. తన భర్త ద్వారా సంతానా న్ని పొందాలన్న భార్య హక్కును ప్రభుత్వం అడ్డుకోలేదని స్పష్టం చేశారు. ప్రస్తుత కేసులోని పూ ర్వాపరాలను పరిశీలించిన తర్వాత ఖైదీకి తన వంశాన్ని నిలుపుకొనే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తీర్పులో వివరించారు. దాంపత్య జీవనం కోసం అనుమతివ్వడం లేదని, వంశాన్ని నిలబెట్టుకోవా లన్న భార్య ఆకాంక్షను, హక్కును గౌరవిస్తున్నట్లు తెలిపారు. ఖైదీ ఇప్పటికే 14 ఏళ్లుగా జైలులో ఉన్న విషయాన్నీ న్యాయమూర్తి ప్రస్తావించారు. పెరోల్ కోసం రూ.20 వేలకు వ్యక్తిగత బాండును సమర్పించడంతో పాటు ఒకరి పూచీకత్తు ఇవ్వాలని షరతు విధించారు.

# ఉత్తర భారతాన్ని కమ్మేసిన పొగమంచు



న్యూఢిల్లీ, డిసెంబర్29(హైదరాబాద్ , డిసెంబర్ 29/అక్షరం న్యూస్:

దట్టమైన పొగమంచు ఉత్తర భారతాన్ని కప్పివేసింది. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా, చండీగఢ్, పశ్చిమ మధ్యప్రదేశ్‌ను మరో రెండు రోజులపాటు దట్టమైన పొగమంచు కమ్మేసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. డిసెంబర్ 31 తర్వాత పొగ మంచు క్రమంగా తగ్గుతుందని వెల్లడించింది. దీంతో ఉత్తర భారతదేశంలోని చాలా రాష్టాల్లో చలి వాతావరణం కొనసాగుతున్నది. చలిగాలుల ప్రభావం వల్ల వచ్చే జనవరి 4 వరకు కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉంది. రానున్న ఐదు రోజుల పాటు ఢిల్లీలో కనిష్ఠ ఉష్ణోగ్రత 7 నుంచి 8 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.

# ఈ ఏడాది కోహ్లీ లిఖించిన రికార్డులివే..

హైదరాబాద్ , డిసెంబర్ 29/అక్షరం న్యూస్:

విరాట్ కోహ్లీ 2019, 2022 మధ్య తన బ్యాడ్ ఫామ్‌తో ఎంతో సతమతమయ్యాడు. తీవ్రంగా విమర్శలు ఎదుర్కొన్నాడు. ఒకప్పుడు విరాట్ కోహ్లీ ప్రతి రెండో-మూడో మ్యాచ్‌లో సెంచరీ చేసేవాడు. కానీ, ఈ మూడేళ్లలో విరాట్ కోహ్లీ బ్యాట్ నుంచి ఏ ఫార్మాట్‌లో ఒక్క సెంచరీ కూడా రాలేదు. అయితే, తీవ్రంగా తన బ్యాడ్‌ఫాంపై శ్రమించిన కోహ్లీ, ఆ తర్వాత మైదానంలో పరుగుల వర్షం కురిపిస్తూ.. దూసుకపోతున్నాడు. ఈ క్రమంలో ఎన్నో రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. అనంతరం విరాట్ కోహ్లీ 2022 టీ20 ఆసియా కప్‌లో ఆఫ్ఘనిస్తాన్‌పై సెంచరీ చేయడం ద్వారా ఫామ్‌లోకి తిరిగి వచ్చాడు. ఆ తర్వాత అతను ప్రతి ఫార్మాట్‌లో పరుగులు చేయడం కొనసాగించాడు. 2023 సంవత్సరం విరాట్ కోహ్లీకి చాలా గుర్తుండిపోయే సంవత్సరంగా మారింది. ఈ సంవత్సరం విరాట్ కోహ్లీ ప్రపంచ కప్‌లో 2000 కంటే ఎక్కువ పరుగులు, 8 సెంచరీలు, 10 హాఫ్ సెంచరీలు, అత్యధిక పరుగులతో సహా అనేక ప్రత్యేక రికార్డులను సృష్టించాడు. 2023లో విరాట్ కోహ్లీ సాధించిన రికార్డులు..2048 పరుగులు చేశాడు.10



సెంచరీలు చేశాడు.8 అర్ధ సెంచరీలు చేశాడు. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో అత్యధిక పరుగులు బాదేశాడు. ఐపీఎల్‌లో 639 పరుగులు చేశాడు.ప్రపంచకప్‌లో అత్యధిక పరుగులు (765) సాధించాడు. ఒకే ప్రపంచకప్ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన సచిన్ టెండూల్కర్ రికార్డు బద్దలు కొట్టాడు. ప్రపంచకప్ సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై వన్డే ఫార్మాట్‌లో 50వ సెంచరీ సాధించిన ప్రపంచంలోనేతొలి ఆటగాడిగా నిలిచాడు. బాక్సింగ్ డే టెస్ట్ మ్యాచ్‌లో అత్యధిక పరుగులు చేశాడు. అలాగే దక్షిణాఫ్రికాపై 2023 చివరి ఇన్నింగ్స్‌లో 76 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. చివరి వరకు జట్టు కోసం ఒంటరిగా పోరాడాడు.2023లో 2000కు పైగా పరుగులు.. విరాట్ కోహ్లీ 2023లో మొత్తం 36 ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఈ 36 ఇన్నింగ్స్‌ల్లో కోహ్లి మొత్తం 2048 పరుగులు చేశాడు. ఈ సమయంలో కోహ్లీ సగటు 66.06గా ఉంది. 2023 లో విరాట్ కోహ్లి మొత్తం 8 సెంచరీలు, 10 హాఫ్ సెంచరీలు చేశాడు.

### ప్లేయర్ ఆఫ్ ది వరల్డ్..

ఇది కాకుండా, ఐపీఎల్ 2023లో శుభ్‌మన్ గిల్ తర్వాత విరాట్ కోహ్లీ అత్యధికంగా 639 పరుగులు చేశాడు. ప్రపంచ కప్ 2023లో కూడా, విరాట్ కోహ్లీ 11 మ్యాచ్‌ల్లో 95.62 సగటుతో 765 పరుగులు చేశాడు. ఇందులో 3 సెంచరీలు, 6 అర్ధ సెంచరీలు ఉన్నాయి. దీంతో విరాట్ కోహ్లి ప్లేయర్ ఆఫ్ ద వరల్డ్ కప్ టైటిల్ కూడా అందుకున్నాడు

# జరిమానాతోపాటు డబ్ల్యూటీసీ పాయింట్లతో భారీ కోత వేసిన ఐసీసీ

హైదరాబాద్ , డిసెంబర్ 29/అక్షరం న్యూస్:

సెంచూరియన్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్టులో స్లో ఓవర్ రేట్ కారణంగా టీమిండియాకు జరిమానా పడింది. దక్షిణాఫ్రికాతో జరిగిన ఓపెనింగ్ టెస్ట్‌లో రెండు ఓవర్లు తక్కువ బౌలింగ్ చేసినందుకు రోహిత్ శర్మ జట్టు రెండు ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్లను కోల్పోయింది. అలాగే, భారత జట్టు మ్యాచ్ ఫీజులో 10% జరిమానా కూడా విధించింది. ఎమిరేట్స్ ఐసీసీ ఎలైట్ ప్యానెల్ ఆఫ్ మ్యాచ్ రిఫరీలకు చెందిన క్రిస్ బ్రాడ్, భారత్ లక్ష్యానికి రెండు ఓవర్లు తక్కువగా ఉండటంతో ఈ శిక్షను విధించాడు. ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం టీమ్ ఇండియాకు ఈ జరిమానా విధించారు. ఇది కనీస ఓవర్ రేట్‌కి సంబంధించినది. ఇందులో, ఆటగాళ్లు నిర్ణీత సమయంలో బౌలింగ్ చేయడంలో విఫలమైన ప్రతి ఓవర్‌కు వారి మ్యాచ్ ఫీజులో 5% జరిమానా విధిస్తారు. స్లో ఓవర్ రేట్‌కు పాయింట్లు తగ్గించడంతో డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో టీమ్ ఇండియా స్థానం బలహీనంగా మారింది. దక్షిణాఫ్రికాపై ఓటమి తర్వాత టీమిండియా 16 పాయింట్లతో 5వ స్థానంలో నిలిచింది. అయితే, పాయింట్లు తగ్గడంతో 14 పాయింట్లతో ఆ జట్టు ఆరో స్థానానికి పడిపోయింది. సెంచూరియన్ టెస్టులో భారత్ మూడో రోజు ఇన్నింగ్స్ 32 పరుగుల తేడాతో ఓడిపోయింది. రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా జట్టును




131 పరుగులకు ఆలౌట్ చేసింది. విరాట్ కోహ్లీ అర్ధశతకం సాధించగా, మిగతా బ్యాట్స్‌మెన్ ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో నాండ్రే బెర్గర్ 4 వికెట్లు తీశాడు.మంగళవారం సూపర్‌స్పోర్ట్ పార్క్ మైదానంలో దక్షిణాఫ్రికా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. కేఎల్ రాహుల్ సెంచరీతో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 245 పరుగులు చేసింది. దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 408 పరుగులు చేయగా, డీన్ ఎల్గర్ 185 పరుగులు చేశాడు. భారత్ 163 పరుగుల వెనుకంజలో ఉన్నప్పటికీ ఆ జట్టు 131 పరుగులు మాత్రమే చేయగలిగింది. దక్షిణాఫ్రికా తరపున తొలి ఇన్నింగ్స్‌లో 185 పరుగులు చేసిన డీన్ ఎల్గర్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. అతను తన కెరీర్‌లో చివరి సిరీస్‌ను ఆడుతున్నాడు. తొలి టెస్టు విజయంతో దక్షిణాఫ్రికా సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది. రెండో, చివరి టెస్టు 2024 జనవరి 3 నుంచి కేప్‌టౌన్‌లో జరగనుంది.

# మెల్ బోర్న్ టెస్టులో ఆస్ట్రేలియా 79 పరుగుల తేడాతో విజయం




హైదరాబాద్ , డిసెంబర్ 29/అక్షరం న్యూస్:

ఆస్ట్రేలియాలో పాకిస్థాన్ జట్టుకు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. మెల్ బోర్న్ టెస్టులో నాలుగో రోజు ఆ జట్టు కుప్పకూలింది. ఈ టెస్టులో ఆస్ట్రేలియా 79 పరుగుల తేడాతో విజయం సాధించగా, మూడు టెస్టుల సిరీస్‌ను 2-0 తేడాతో కూడా కైవసం చేసుకుంది. మెల్‌బోర్న్‌లో, ఆస్ట్రేలియా పాకిస్తాన్‌కు 317 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. దానికి ప్రతిస్పందనగా పాక్ జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో 237 పరుగులు మాత్రమే చేయగలిగింది. అంతకుముందు ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 318 పరుగులు చేసింది. దీంతో పాకిస్థాన్ 264 పరుగులు చేయగలిగింది. ఆస్ట్రేలియా జట్టు తన రెండో ఇన్నింగ్స్‌లో 262 పరుగులు చేసింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో 360 పరుగుల తేడాతో ఘోర పరాజయం పాలైన పాకిస్థాన్‌కు మెల్‌బోర్న్ టెస్టులో సువర్ణావకాశం లభించింది.

లక్ష్యం 317 పరుగులు, దానిని సాధించడానికి పాక్ జట్టుకు రెండు రోజుల పూర్తి సమయం ఉంది. కానీ, ఆస్ట్రేలియా బౌలర్ల ముందు పాకిస్థాన్ ప్లాన్ అంతా వృథా అయింది. ఫలితంగా సిరీస్‌ను ఓడిపోకుండా కాపాడుకోలేకపోయింది. 317 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ రెండో ఇన్నింగ్స్‌లో శుభారంభం జరగలేదు. వీరి ఓపెనింగ్ జోడీ కేవలం 8 పరుగులకే పెవిలియన్ చేరింది. ఓపెనర్లిద్దరూ 50 పరుగుల వ్యవధిలో పెవిలియన్‌కు చేరుకున్నారు. అంటే ఇప్పుడు ఆశలన్నీ జట్టులోని కీలకమైన ఇద్దరు బ్యాట్స్‌మెన్‌లపైనే ఉన్నాయి. వారిలో ఒకరు కెప్టెన్ షాన్ మసూద్ కాగా, మరొకరు మాజీ కెప్టెన్ బాబర్ ఆజం. షాన్ మసూద్, బాబర్ ఆజం కలిసి మూడో వికెట్‌కు 61 పరుగులు జోడించారు. షాన్ మసూద్ 71 బంతుల్లో 60 పరుగులు చేయగా, బాబర్ ఆజం 79 బంతుల్లో 41 పరుగులు చేశాడు.

పాకిస్థాన్ తరుపున సల్మాన్ అఘా కూడా ధీటుగా బ్యాటింగ్ చేసి 50 పరుగులు చేశాడు. మహ్మద్ రిజ్వాన్‌తో కలిసి ఆడుతున్నప్పుడు కూడా పాకిస్థాన్‌పై ఆశలు చిగురించాయి. కానీ, మ్యాచ్‌లో పాక్ పునరాగమనం చేస్తోందని అనిపించినప్పుడల్లా ఆస్ట్రేలియా బౌలర్లు వికెట్లు తీసి పరాజయం వైపు నెట్టేశారు.ఆస్ట్రేలియా తరపున కెప్టెన్ పాట్ కమిన్స్ రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టాడు. అంతకు ముందు తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు కూడా తీశాడు. మెల్‌బోర్న్ టెస్టులో 10 వికెట్లు తీసి అద్భుతంగా రాణించాడే. ఈ విజయం కోసం, కమిన్స్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా కూడా ఎంపికయ్యాడు. ఆస్ట్రేలియా, పాకిస్థాన్‌ల మధ్య సిరీస్‌లో మూడవ, చివరి టెస్టు సిడ్నీలో జరగనుండగా, ఇది దేవిడ్ వార్నర్‌కు చివరి టెస్టుగా మారనుంది.



# ఒకటి నుంచి ఐదో స్థానానికి పడిపోయిన భారత్

హైదరాబాద్ , డిసెంబర్ 29/అక్షరం న్యూస్:

దక్షిణాఫ్రికాపై తొలి టెస్ట్ లో ఓటమితో టీమ్ ఇండియా స్థానం మారిపోయింది. డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానం నుంచి ఐదో స్థానానికి పడిపోయింది. అది కూడా వెల్లడం, వెల్లడం పాక్ ని కూడా దాటి కిందకు పడిపోయింది. పాక్ 61.11 విన్నింగ్ పర్సంటేజీతో రెండో స్థానంలో నిలిచింది. భారత్ కంటే బంగ్లాదేశ్, న్యూజిలాండ్ జట్లు కూడా ముందున్నాయి. ఒక్క టెస్ట్ మ్యాచ్ లో ఓడిపోయినంత మాత్రాన ఇంత దిగువకి పోతామా? అని అభిమానులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. తొలి టెస్టులో దక్షిణాఫ్రికాపై ఇన్నింగ్స్ 32 పరుగుల భారీ తేడాతో ఓటమి పాలైంది. ప్రస్తుతం టీమిండియా విజయాల శాతం 44.44గానే ఉంది. ఇప్పుడు నెంబర్ వన్ ర్యాంక్ కి సౌతాఫ్రికా చేరుకుంది. డబ్ల్యూటీసీ టెస్ట్ ఛాంపియన్ షిప్ ప్రవేశపెట్టిన తర్వాత టీమ్ ఇండియా రెండు సార్లు ఫైనల్ చేరింది. ఫైనల్ ఫోబియాతో రెండుసార్లు టైటిల్ చేజార్చుకుంది. తొలి ఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో ఓడిపోయింది. ఈ ఏడాది జరిగిన ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓడి ట్రోఫీ చేజార్చుకుంది. ఫైనల్ మ్యాచ్ ఫోబియా నుంచి భారత జట్టు ఎప్పుడు బయటపడుతుందో తెలీదు. టెస్ట్ మ్యాచ్ ర్యాంకింగుల్లో సౌతాఫ్రికా నెంబర్ వన్ స్థానంలో ఉంది. తర్వాత రెండో స్థానంలో పాకిస్తాన్ (61.11), మూడో స్థానంలో న్యూజిలాండ్ (50.00) ఉన్నాయి. నాలుగో స్థానంలో బంగ్లాదేశ్ (50.00), ఐదో స్థానంలో భారత్ (44.44), ఆరో స్థానంలో ఆస్ట్రేలియా (41.67), ఏడో స్థానంలో వెస్టిండీస్ (16.67), ఎనిమిదో స్థానంలో ఇంగ్లండ్ (15.00), తొమ్మిదో స్థానంలో శ్రీలంక (0) ఉన్నాయి.




## బ్యాటింగ్ వైఫల్యమే మా కొంప ముంచింది

హైదరాబాద్ , డిసెంబర్ 29/అక్షరం న్యూస్:

సౌతాఫ్రికాతో జరిగిన తొలి టెస్టులో టీమిండియా ఇన్నింగ్స్ 32 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఈ విషయంపై కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. బ్యాటింగ్ వైఫల్యమే మా కొంప ముంచిందని అన్నాడు. తొలి ఇన్నింగ్స్ లో కేఎల్ రాహుల్ అద్భుతమైన సెంచరీ చేసి, టీమిండియా గౌరవ ప్రదమైన స్కోరు సాధించేలా చేశాడని అన్నాడు. అలాగే రెండో ఇన్నింగ్స్ లో విరాట్ కొహ్లీ అద్భుతంగా ఆడాడాని అన్నాడు. అయితే మ్యాచ్ లో ఎవరో ఒకరు బాగా ఆడితే సరిపోదని అన్నాడు. ఇది సమష్టి కృషి అని అన్నాడు. అందరూ కలిసి రాణిస్తేనే విజయం సాధ్యమని అన్నాడు. రెండో ఇన్నింగ్స్ లో బ్యాటర్లు తమ స్థాయికి తగిన ప్రదర్శన చేయలేకపోయారని అన్నాడు. అలాగే సౌతాఫ్రికా బౌలర్లు రాణించిన పిచ్ పై మన బౌలర్లు తేలిపోవడం మ్యాచ్ ని మలుపు తిప్పిందని అన్నాడు. పిచ్‌కు తగినట్లు వారు బౌలింగ్ చేసినట్టు మన బౌలర్లు చేయలేకపోయారని చెప్పాడు. అయితే కుర్రాళ్లతో నిండిన టీమ్ ఇండియాలో వాళ్లకు సౌతాఫ్రికాలో ఆడిన అనుభవం ఉందని అన్నాడు. అందువల్ల ఇక్కడ వాతావరణానికి వారు త్వరగానే అలవాటు పడ్డారని తెలిపాడు. కాకపోతే ఈ పరాజయంపై ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరమైతే ఉందని అన్నాడు. ఈ ఓటమిని జీర్ణించుకోవడం అంత తేలిక కాదని, రెండో టెస్టుకు సంసిద్ధులం అవుతామని తెలిపాడు. అయితే బౌలర్లను విమర్శిస్తూనే, వారికి సౌతాఫ్రికాలో ఆడిన అనుభవం లేదని అన్నాడు. అందుకనే ప్రభావం చూపలేకపోయారని వెనకేసుకు వచ్చాడు. కానీ బ్యాటర్లు మాత్రం సెకండ్ ఇన్నింగ్స్ లో ఇంత దారుణంగా అవుట్ కావడం ఊహించలేదని అన్నాడు. కానీ క్రీడాకారులుగా ఇలాంటి సమయాల్లోనే ధైర్యంగా ఉండి, తర్వాత మ్యాచ్ లో తామేంటో నిరూపించుకోవాలని అన్నాడు. ఈ సెకండ్ ఇన్నింగ్స్ లో 8 మంది టీమిండియా ఆటగాళ్లు సింగిల్ డిజిట్ కే అవుట్ అయిపోవడం ఘోరాతీ ఘోరంగా అభివర్ణిస్తున్నారు. వీరిలో కెప్టెన్ రోహిత్ తో సహా మూడు డకౌట్లు కూడా ఉన్నాయి. మిగిలిన 5 గురు సింగిల్ డిజిట్లకి అవుట్ అయిపోయారు. టీమిండియా చేసిన 131 పరుగుల్లో కొహ్లీ (76), గిల్ (26) వీరు చేసినవే 102 పరుగులు ఉండటం విశేషం.

## సెన్సార్ పూర్తి చేసుకున్న హనుమాన్




హైదరాబాద్ , డిసెంబర్ 29/అక్షరం న్యూస్:

టాలీవుడ్ టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'హనుమాన్' . భారతీయ ఇతిహాసాల్లోని హనుమంతుని కథ స్ఫూర్తితో ఈ సినిమా రానుంది. ఇందులో జాంబి రెడ్డి కథానాయకుడు తేజ సజ్జా హీరోగా నటిస్తున్నాడు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక సూపర్ హీరో సిరీస్‌గా తెరకెక్కుతోన్న ఈ సినిమా నుంచి వచ్చిన టీజర్‌తో పాటు ట్రైలర్‌లు హాలీవుడ్ స్థాయి విజువల్స్‌తో అందరినీ ఇంప్రెస్ చేస్తున్నాయి. ఇదిలావుంటే.. తాజాగా ఈ మూవీ నుంచి సెన్సార్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్.హనుమాన్ చిత్రం తాజాగా సెన్సార్ కంప్లీట్ చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ సినిమాకు యూ సర్టిఫికేట్ ఇచ్చింది.

# ప్రజల వద్దకు ప్రజా పాలన..

- అర్హులైన ప్రతి ఒక్కరికి 6 గ్యారంటీలు..
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు.




**పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 29 అక్షరం న్యూస్:** ప్రజల వద్దకు పాలన అందించేందుకు ప్రజా పాలన కార్యక్రమం రూపకల్పన చేశామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి మండలం ములసాల మరియు పెద్దపల్లి పట్టణంలోని 10,11వ (రంగంపల్లి) వార్డుల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభల్లో శుక్రవారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలువురి నుండి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచి 6 గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమం కింద మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, గ్రామంలోని ప్రతి కుటుంబం వారి కుటుంబ పరిధిలో రావాల్సిన పథకాలకు దరఖాస్తులను చేసుకోవాలని తెలిపారు. గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన సభలో దరఖాస్తులు సమర్పించలేని వారు జనవరి 6 వరకు తమ దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శికి అందజేయాలని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకునే విధంగా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే సూచించారు. గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి వర్తింపజేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని, పథకాల అమలుపై దళారులు, ఇతరులు చెప్పే మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. 6 గ్యారంటీల్లో ఇప్పటికే ఆరోగ్య శ్రీ రూ. 10 లక్షలకు పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి రెండు పథకాలను అమలు చేశామని, మిగతా పథకాలను ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారులు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మధుసూధన్ శర్మ, ఎంపీడీఓ రాజు, మున్సిపల్ కమీషనర్ వెంకటేష్, ఎంపిఓ సుదర్శన్, ఎలక్ట్రిసిటీ ఏఈ కోటేశ్వర్ రావు, సర్పంచ్ ఎలగందుల శంకరయ్య, ఏపీఎం దివ్య, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కడార్ల శ్రీనివాస్, కట్కూరి సుధాకర్ రెడ్డి, నూగిళ్ళ మల్లయ్య, భూతగడ్డ సంపత్, ఉప్పు రాజు, పూదరి మహేందర్, అమీరిషెట్టి సతీష్, తూముల సుభాష్, సుధమల్ల అమ్రేశ్, పాగాల శ్రీకాంత్, ఎరుకల రమేష్ , ఎండీ సర్వర్, బొడ్డుపల్లి శ్రీనివాస్, వేముల రాజు, బొడ్డుపల్లి తిరుపతి, ఎండీ నదిం, అన్వర్, బబ్లూ, కటికినపల్లి రవి, సతీష్, అమిరిషెట్టి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# గోపర పల్లి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమం



**ఓదెల/పెద్దపల్లి డిసెంబర్ 29 (అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని గొపరపల్లె గ్రామంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలపై ప్రజాపాలన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ప్రత్యేక అధికారి జగన్మోహన్ రెడ్డి హాజరయ్యారు ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సందేహాన్ని చదివి వినిపించారు ఈ సందర్భంగా అభయహస్తం గృహ జ్యోతి మహాలక్ష్మి రైతు భరోసా ఇందిరమ్మ గృహాలు పథకాల కింద అనేక దరఖాస్తులు స్వీకరించారు ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవచ్చని అదేవిధంగా దరఖాస్తు ఫారాలు సంబంధించిన అధికారుల దగ్గర కార్యదర్శుల దగ్గర బిఎల్ వాళ్ల దగ్గర దొరుకుతాయని ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకొని ప్రజా పాలన సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి యాకన్న సర్పంచ్ కరక మల్లారెడ్డి ఎంపిటిసి గోపు లావణ్య నారాయణరెడ్డి రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేందర్ అంగన్వాడి కార్యకర్తలు ఆశ కార్యకర్తలు మరియు గ్రామ పోలీస్ ఆఫీసర్స్ తోపాటు ప్రజలు పాల్గొన్నారు

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఏగోలపు సదయ్య గౌడ్



**పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 29 అక్షరం న్యూస్:** పెద్దపల్లి మండలం ముత్తారం గ్రామంలో రాయణవేన శంకరమ్మ గత ఆరు రోజుల క్రితం అకాల మరణం చెందారు. ఈరోజు మృతురాలు శంకరమ్మ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పమార్శించిన బిజెపి రాష్ట్ర నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్... పెద్దపల్లి మండలం రేగడి మద్దికుంట గ్రామంలో వెలిచాల మొగిలి గార్ల కుమారుడు వెలిచాల అనీల్ గత కొన్ని రోజుల క్రితం అకాల మరణం చెందారు. ఈరోజు మృతుడు వెలిచాల అనిల్ ఇంటికి వెళ్లి వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ రాష్ట్ర నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్.. పెద్దపల్లి మండలం బొంపెల్లీ గ్రామంలో పిల్లి రమేష్ గౌడ్ తల్లి పిల్లి రాజేశ్వరి గత కొన్ని రోజుల క్రితం అకాల మరణం చెందారు. ఈరోజు మృతురాలు రాజేశ్వరి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరమార్శించిన బిజెపి రాష్ట్ర నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్.. ఈ కార్యక్రమంలో రాయణవేన స్వామి, గడిచర్ల రాజు ,అభి,విరబోయన శంకర్,వెలిచాల తిరుపతి, అశోక్,భూషనవేన శ్రీనివాస్, రాజయ్య, తూండ్ల రాజయ్య, మంతెన లక్ష్మణ్ మృతుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# యువతకు స్పోర్ట్స్ కిట్లు పంపిణి చేసిన సర్పంచ్

- బానోత్ సుగుణ కిషన్ నాయక్



**మహబూబాబాద్ /కొత్తగూడ /డిసెంబర్ 29/అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం రామన్నగూడెం తండా గ్రామ పంచాయతీలోని లాడాయి గడ్డ, రామన్నగూడెం, రామన్నగూడెం తండాకు చెందిన క్రీడాకారులకు సర్పంచ్ బానోత్ సుగుణ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో క్రికెట్,వాలీబాల్ కిట్టు టీ షర్టు పంపిణీ చేయ డం జరిగింది, ఇ కిట్స్ ఎన్నికలకు ముందు రావడం తో కోడ్ కారణంగా ఇవ్వక పోవడం వలన పంచాయతీ కార్యదర్శి కార్యదర్శి మౌనిక యూత్ సభ్యులకు కిట్లు పంపిణి చేశారు, వీటికి సంబంధించి యువత క్రిడల్లో రానించాలని గ్రామపంచాయతీ కి మంచి పేరు తీసుకు వచ్చేలా కృషి చేయాలని సర్పంచ్ బానోత్ సుగుణ కిషన్ నాయక్ అన్నారు, ఇ కిట్ల పంపిణిలో ఉపసర్పంచ్ తడూరి ప్రభాకర్, గుగులోత్ రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా రాజు, వార్డ్ మెంబర్ ఎన్నం యాదన్న,బానోత్ బాలాజీ,గుగులోత్ భోజ్య, జరుపుల లింగన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు తేజవత్ దేశ్య, కొర్ర హచ్చు, గుగులోత్ రవి,యూత్ అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు కొనసాగిన ప్రజా పాలన దరఖాస్తుల వెల్లువ




**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),డిసెంబర్ 29, అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన రెండవ రోజు సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని15వ వార్డు, 4వ వార్డులో కొనసాగింది. ఉదయం నుండి ప్రారంభమైన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.ప్రజలు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారు. పట్టణం లోని వైశ్య భవన్ తో పాటు పూసాల రోడ్డులో గల వివేకనంద హై స్కూల్ లో ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులను స్వీకరించేందుకు ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నారు. ఉదయం 8 గంటల నుండి ప్రజలు చేరుకొవడం తో ప్రజా ప్రతినిధులు అధికారులు మహిళలకు సహకరించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత రమేష్ గౌడ్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకు పాలన కార్యక్రమం తో ప్రజలకు సంక్షేమ పథకాలను అందించేందుకు గ్రామీణ స్థాయి నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని తెలిపారు.

ప్రజలు రేషన్ కార్డ్ ఆధార్ కార్డ్ జిరాక్స్ ఫోటోతో పూర్తి చేసిన దరఖాస్తులను అందించి సహకరించాలన్నారు. ప్రజా పాలన కార్యక్రమానికి హాజరైన జిల్లా మెప్మా పీ.డీ.రజిని స్వీకరించిన దరఖాస్తులకు రిసీవ్డ్ కాపీని అందించాలని ఫారాలలో పూర్తి స్థాయిలో సమాచారాన్ని పరిశీలించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు మమ్మద్ నిషాద్ రఫీక్ దున్నపోతుల రాజయ్య మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ స్పెషల్ ఆఫీసర్ భాస్కర చారి ఏ.ఈ శంకర్ అంగన్వాడి టీచర్లు ఏ.ఎన్.ఎం.లు ఆశ వర్కర్లు, మున్సిపల్ మేనేజర్ కలిముద్దిన్, మున్సిపల్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## అప్పన్నపేట విండో చైర్మన్ పై అవిశ్వావం



**పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 29 అక్షరం న్యూస్:** పెద్దపల్లి మండలం అప్పన్నపేట సింగిల్ విండో ఛైర్మన్ దాసరి చంద్రారెడ్డిపై శుక్రవారం మెజార్టీ డైరెక్టర్లు అవిశ్వాస నోటీసు ఇచ్చారు. సహకార జిల్లా అధికారి శ్రీమాలకు అవిశ్వాస నోటీసు అందించారు. తెలంగాణ సహకార చట్టం – 1964 ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. అవిశ్వాసం నోటీసు ఇచ్చిన వారిలో వైస్ చైర్మన్ చింతపండు సంపత్, ఆరె తిరుపతి, సోమ చంద్రయ్య, గండు వెంకటేష్, చింతపండు మల్లయ్య, ఎల్లంకి స్వామి, మొలుమూరి గోపాల్, తాడిశెట్టి సదయ్య, కొత్త వెంకటమ్మ, లోకిని శారద ఉన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కరీంనగర్, తిమ్మాపూర్ డిసెంబర్ 29 (అక్షరం న్యూస్):** మానకొండూరు మండలం కొండపల్కల గ్రామంలో అర్హులైనవారందరు ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ నల్ల వంశీధర్ రెడ్డి కోరారు. శుక్రవారం గ్రామంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుర్రాల వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నలగొండ రాములు, మాడ తిరుపతి రెడ్డి, గౌడ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నలగొండ తిరుపతి గౌడ్, కొత్తిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాడ శివ రెడ్డి, గట్టు తిరుపతి, మెట్టపల్లి అంజి, గట్టు శ్రీధర్, గట్టు కిరణ్, మాడ మధుకర్ రెడ్డి, దరిపెల్లి చింటూ, దూలం తిరుపతి, అఖిల్, కాట కనకయ్య దూలం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

- కార్యకర్తలు మనో ధైర్యం కోల్పోవద్దు
- ములుగు జడ్పీ చైర్మన్ నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి




**మహబూబాబాద్ /కొత్తగూడ /డిసెంబర్ 29/అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ గ్రామ క మిటీ అధ్యక్షులు దారం సమ్మ య్య తల్లి ఇటీవల అనారోగ్యం తో మరణించారు, వారి కుటుం బాన్ని పరామర్శించి,కుటుంబం సభ్యులను ఓదార్చారు, అదే విదంగా కొత్తగూడ మండల కేంద్రంలోని మన తెలంగాణ పత్రిక విలేకరి తేజవత్ మురళి నాయక్ కు చెందిన లక్ష్మి ఫ్యామిలీ దాబా రెస్టారెంట్ ను ప్రారంభించారు, అనంతరం పాత్రికెయుల సమావేశం లో పాల్గొని మాట్లాడుతూ తన గెలుపు కోసం రాత్రి అనక పగల నక కష్టపడిన కార్య కర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు,ప్రజల ఇచ్చిన తీర్పునకు కట్టుబడి ఉన్నామని అన్నారు,ప్రతిపక్షం లో ఉన్న మనం ప్రజల తరుపున ప్రభు త్వం ఇచ్చిన హామీ లు నెర వేర్చక పోతే ప్రజల ప్రజల తరు పున ప్రజా ఉద్యమం చేస్తామని అని అన్నారు,ఈ కార్యక్రమం లో ఒడిసిఎంసీ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొ మ్మనబోయిన వేణు,అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయ క్,సీనియర్ నాయకులు ఈసం సమ్మయ్య,పోగులపల్లి సర్పంచ్ అజ్మీరా మంగమ్మ రవి, గుంజే డు సర్పంచ్ అజ్మీర రజిత రమే ష్,కొత్తగూడ మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి శ్యామల, గుంజేడు ట్రస్ట్ మాజీ చైర్మన్ వాసం వెంకన్న.ఈసం సాయి కిరణ్,దేవన్న,ఆవుల రమేష్, లోడి వెంకన్న,జాడి రవీందర్, సిరిగిరి సురేష్, బొడ సుమన్, యాదగిరి కిరణ్,పస్తాం ముసల య్య,రాజేష్,సిరిగిరి శివ, జిమ్మి డి శ్రీను,మోతె శివ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన యాసిన్‌బిని సన్మానించిన సింగిల్ విండో చైర్మన్ దంపతులు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్29/అక్షరం న్యూస్:** మండల పరిధిలోడాక్టరేట్ పొందిన యాసిన్ బి ని సన్మానించిన సింగిల్ విండో చైర్మన్ దంపతులు. అయిజ పట్టణ నిరుపేద కుటుంబానికి చెంది పట్టణంలోనే మొట్టమొదటి పిహెచ్ డి పూర్తి చేసి డాక్టరేట్ సాధించిన మహిళగా రికార్డు పొందిన యాసిన్ బీ ని అయిజ సింగిల్ విండో అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి, ఎంఈఓ మేరమ్మ దంపతులు శుక్రవారం నాడు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం దీనికంత పరోక్షంగా అండగా నిలిచిన ఆమె తల్లి మాసంబిని మరియు డాక్టరేట్ సాధించిన యాసిన్ బి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాస్మిన్ బి తన పట్టుదలతో ఉన్నత స్థానం సాధించి జాస్మిన్ గా విద్యా పరిమళాలు వెదజల్లుతున్నదని అన్నారు. పదవ తరగతి వరకు ప్రభుత్వ బాలికల పాఠశాలలో చదివి దూరవిద్య ద్వారాహిందీ లో ఇంటర్, డిగ్రీ, పీజీలు చేసి 2017 సంవత్సరంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే మూడవ ర్యాంకు సాధించి గద్వాల పట్టణంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల యందు ఉపాధ్యాయురాలుగా స్థిరపడిందని వారు కొనియాడారు. అంతటితో సంతృప్తి చెందని యాసిన్ బి 2018 సంవత్సరంలో డాక్టర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం నుండి మేహ్రూ నిషా పర్వేజ్ కత్యూ మరియు శైలి అనే అంశంపై పరిశోధనలు చేసి 2023 సంవత్సరం డాక్టరేట్ పొందడం అభినందనీయమన్నారు. ఈమె చేసిన ఈ కృషి నిరుపేద విద్యార్థి, విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందన్నారు. పేదవారైనా కుటుంబ సభ్యులు మరియు నిరుద్యోగి గా ఉన్న భర్త సహకారంతోనే తాను ఈ విజయాన్ని సాధించిందని చెప్పడం ఆమె అవునత్యాన్ని గుర్తు చేసిందని వారు పేర్కొన్నారు.

## సింగరేణి కార్మికులు, ఉద్యోగులకు కరోనా కొత్త వేరియంట్ పై అవగాహన



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబరు 29/అక్షరం న్యూస్:** జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఆదేశాల మేరకు సింగరేణి వైద్య ఆరోగ్యశాఖ వారు,డి వై సి ఎం ఓ డాక్టర్ ఆర్ కిరణ్ రాజ్ ఏరియా హాస్పిటల్ ఆర్ జి 1 లో "కరోనా కొత్త వేరియంట్ గా మారి మళ్ళీ ప్రజల్లో వ్యాపిస్తున్న సందర్భంగా"కార్మికులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ జి-1 ఏరియా ఆరోగ్య అధికారి డాక్టర్ ఎన్ సుమన్ జిడికె కోల్ మైన్ 2,2 ఏ,5 ఉద్యోగులందరికీ వివరిస్తూ,కరోనా కొత్త వేరియంట్ ప్రజల్లో తీవ్ర ప్రభావాన్ని చూపుతున్న సందర్భంగా మాస్క్,సోషల్ డిస్టెన్స్ ని పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఓసి 5 కాలరీ మేనేజర్ అనిల్ గబలే,పి.శ్రీనివాస్ సేఫ్టీ ఆఫీసర్,ఫెరోజ్ ఖాన్ వెల్ఫేర్ ఆఫీసర్,ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనను పకడ్బందీగా నిర్వహించాలి

- ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి



**నాగర్ కర్నూల్ డిసెంబర్ 29(అక్షరం న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం 6 గ్యారెంటీల పథకాలను అమలు చేయటం జరుగుతుందని, ప్రభుత్వం అమలు చేసే ఆరు గ్యారెంటీల పథకాలను పకడ్బందీగా అమలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ కూచకుళ్ళ దామోధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో పలు మున్సిపాలిటీ వార్డులలో పర్యటించారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారుల నుంచి అధికారులు తీసుకుంటున్న ధరఖాస్తులను పరిశీలించారు. నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ లోని 9,13,19,21 వార్డు లలో ఎమ్మెల్సీ కూచకుళ్ళ దామోధర్ రెడ్డి పర్యటించారు. లబ్ధిదారుల ధరఖాస్తులను పరిశీలించారు. తాడూరు మండలం యాదిరెడ్డి పల్లి గ్రామంలో ఎమ్మెల్సీ కూచకుళ్ళ దామోధర్ రెడ్డి ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కూచకుళ్ళ దామోధర్ రెడ్డి మాట్లాడుతూ మహలక్ష్మీ పథకంలో అర్హులైన మహిళలకు రూ. 2500 రూపాయల ను అందజేయడం జరుగుతుందన్నారు. రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ ను అందజేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రైతు భరోసా పథకంలో రైతులకు, కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు సహాయము చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారి చేసిందన్నారు. గృహ జ్యోతి, చేయూత, యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలను అర్హులైన ప్రజలకు వర్థింపజేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వారిని రిని పరామర్శించిన అయిజ మండల మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సంకాపురం రాముడు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్29/అక్షరం న్యూస్:** మండల పరిధిలో అనారోగ్యం తో బాధపడుతున్న వారిని రిని పరామర్శించిన అయిజ మండల మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సంకాపురం రాముడు. గద్వాల్ జిల్లా అయిజ మండలం వేణి సోంపురం గ్రామానికి చెందిన ఎసన్న కుమారుడు తరుణ్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. శుక్రవారం కర్నూల్ లోని విశ్వ బారతి ఆసుపత్రిలోని పరామర్శించారు. టిటి దొడ్డి సీనియర్ నాయకులు ఉమేష్ గౌడ వేణి సోముపురం సర్పంచ్ నర్సోజీ మెడికొండ మాజీ సర్పంచ్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## ప్రతిష్టాత్మకంగా గ్యారంటీల అప్లికేషన్ల స్వీకరణ

-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్29/అక్షరం న్యూస్:** మండల పరిధిలో శుక్రవారం నా అయిజ మండల కేంద్రంలో ఉప్పల్ క్యాంపు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీల అప్లికేషన్ల స్వీకరణ ఉప్పల క్యాంపు సర్పంచి ప్రభావతమ్మ మరియు కర్రన్న ప్రవీణు శాంత దూత ఆధ్వర్యంలో అప్లికేషన్లు స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి అయిజ మండల పార్టీ అధ్యక్షుడు తనూరు జయన్న రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ టౌన్ ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పులికల్లు దేవన్న సుందరాజు రవీందరు రాజపురం రాముడు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌డి డాక్టరేట్ సాధించిన యాసిన్‌బికు సన్మానం

- పిసిసి అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్29/అక్షరం న్యూస్:** మండల పరిధిలో పిహెచ్ డి పూర్తి చేసి డాక్టరేట్ సాధించిన అయిజ మున్సిపాలిటీ కి చెందిన యాసిన్ బి ఘనంగా సత్కరించిన పిసిసి అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి. అనంతరం అయిజ మున్సిపాలిటీ లోని 19వ వార్డుకు చెందిన డీజే మాసూమ్ సోదరి అయిన మహబూబ్బి, హుస్సేన్ సాబ్ గార్ల కుమార్తె అయిన ఎస్ యాసిన్ బి భర్త మహమ్మద్ భాష అయినా ఈమె ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి పట్టుదల చదువుపై ఉన్న గట్టి సంకల్పంతో పిహెచ్డి సాధించి డాక్టరేట్ పట్టా పొందినందుకు గాను అదే వార్డు కౌన్సిలర్ మరియు పిసిసి అధికార ప్రతినిధి అయిన మాస్టర్ షేక్షావలి ఆచారి వారి మిత్రబృందంతో కలిసి వారి ఇంటికి వెళ్లి ఆమెను శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాండురంగరాజు,కృష్ణారెడ్డి ,ఫిరోజ్, శాలి,తెలుగు కేశన్న, అహ్మద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాముల వారి అక్షింతల శోభయాత్ర



**కరీంనగర్, తిమ్మాపూర్ డిసెంబర్ 29 (అక్షరం న్యూస్):** తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామంలో శుక్రవారం అయోధ్య రామయ్య అక్షింతల శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. పెద్దమ్మ దేవాలయం నుండి అభయాంజనేయ స్వామి దేవాలయం వరకు రామనామంతో జయ జయ ధ్యానాలు చేస్తూ అక్షింతలను ఊరేగించారు. అనంతరం కమిటీ పర్యవేక్షణ అధ్యక్షులు బోనాల మోహన్ మాట్లాడుతూ జనవరి ఒకటవ తేదీ నుంచి 15వ తేదీ వరకు ప్రతి గడపగడపకు అక్షింతల వితరణ చేస్తామని అక్షింతల వితరణ తో పాటుగా కరపత్రాలు కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాములవారి అక్షింతల వితరణ కమిటీ పర్యవేక్షణ అధ్యక్షులు బోనాల మోహన్, బీజేవైఎం అధ్యక్షులు పాశం అనిల్, బీజేవైఎం కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పచ్చి అబద్ధాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

- కాంగ్రెస్ హామిలను నెరవెర్చదాకా వదలిలేదు.
- మంచి ప్రభుత్వాన్ని పోగోట్టుకున్నమని ప్రజలు మదనపడుతున్నారు.
- దేశంలో ఎక్కడ లేని సంక్షేమం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో జరిగింది.
- కార్యకర్తలేవ్వరు అధైర్య పడవద్దు.
- మీ అందరి వెంట మీకు ధైర్యంగా మెమున్నాం.
- రాష్ట్ర మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్,మాజీ ఎంపీ వినోద్ కుమార్.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 29/అక్షరం న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం పై,కేసీఆర్ పై పచ్చి అబద్ధాలతో దుర్మార్గులమైన ప్రచారాలను చేసి కాంగ్రెస్ అధికారం లోకి వచ్చింది.కాంగ్రెస్ పార్టీ హామిలు నెరవెర్చదాకా వదలేదిలేదనీ,తెలంగాణ రాష్ట్రం లో కేసీఆర్ పాలనలో దేశంలో ఎక్కడ లేని సంక్షేమం జరిగిందని కేసీఆర్ అనేక ప్రజహిత సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసారని,ప్రజాస్వామ్యంలో గెలుపుఓటములు సహజమని పదవుల కోసం పనిచేసేవాళ్లము కాదని పదవి ఉన్న లేకున్నా తెలంగాణ ప్రజలకోసమే పని చేస్తామని రాష్ట్ర మాజీ మంత్రి కోప్పుల





ఈశ్వర్,మాజీ ఎంపీ వినోద్ కుమార్ అన్నారు.శుక్రవారంగోదావరిఖని పట్టణం లోని తిలక్ నగర్ విశ్వం కమ్యూనిటీ హాల్లో మాజీ ఎమ్మెల్యే జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అధక్షతన రామగుండం నియోజక వర్గం బీ.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి లుగా మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్,మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ వినోద్ కుమార్, పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి కార్మిక వర్గానికి కేసీఆర్ అనేక సౌకర్యాలు కల్పించారన్నారు.సమైక్య పాలనలో తెలంగాణ ప్రాంతామంతా వివక్షకు గురైయుందని తెలంగాణ రాష్ట్రం ఎర్పడిన తర్వాతే 9 ఎళ్ల కేసీఆర్ పాలనలో రైతులకు సాగునీరు కరెంటు త్రాగునీరు అందించామన్నారు.కాంగ్రెస్ పార్టీ కేసీఆర్ పై దుర్మార్గమైనా ప్రచారాలు చేసారనీ ప్రజలను మైసం చేసి గద్దెనెక్కారన్నారు.కార్యకర్తలు ఎవ్వరు అధైర్య పడవద్దని మీ అందరికి అండగా ఉంటామని తెలిపారు.

**బీ.ఆర్.ఎస్ శ్రేణులను కంటికి రెప్పలగా కాపాడుకుంటాం: బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

రామగుండం నియోజకవర్గం లోని ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలగా కాపాడుకుంటామని బీ .ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు.రామగుండం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారాలతో ఎన్నికల్లో గెలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నాడు అలుపెరగనీ పోరాటం సాగించి స్వరాష్ట సాధించామన్నారు. పెద్దపల్లి పార్లమెంటు ఎంపిగా మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్ ని రాబోవు ఎన్నికల్లో గెలిపించుకుందన్నారు. బీ.ఆర్.ఎస్ శ్రేణుల కోసం ప్రతి రోజు గోదావరిఖని బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం లో సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు అందుబాటులో ఉంటామన్నారు.బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు ఏ కష్టం వచ్చినా తాము ముందుటామన్నారు.ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ అముల నారాయణ,కార్పోరేటర్లు పెంట రాజేష్,సాగంటి శంకర్,కొమ్ము వేణుగోపాల్,దొంత శ్రీనివాస్,పాముకుంట్ల భాస్కర్,కల్వచర్ల కృష్ణ వేణీ, దాతు శ్రీనివాస్,ముదాం శ్రీనివాస్,బాదే అంజలి, జనగామ కవిత సరోజిని,కో ఆప్షన్ సభ్యులు దివాకర్, రఫీ,తస్నింభాను,బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పి.టి. స్వామి,నడిపెల్లి మురలీధర్ రావు,కౌశిక హరి, జె.వి. రాజు,కలువల సంజీవ్,గోపు అయులయ్య యాదవ్, రామమూర్తి,కౌటం బాబు,పీచర శ్రీనివాస్,తోడేటి శంకర్ గౌడ్,రవి,గాధం నందు,నారాయణదాసు మారుతి, కొల సంతోష్ గౌడ్,పిల్లి రమేష్,మెతుకు దేవరాజ్,నూతి తిరుపతి,బోడ్డుపల్లి శ్రీనివాస్,సర్పంచ్ లు ధర్మాజీ కృష్ణ, మెరుగు పోశం,తిరుపతి నాయక్,శ్రీనివాస్ రెడ్డి,జడ్సన్ రాము తదితరులు పాల్గొన్నారు.



# కోవిడ్‌పై ఆందోళన వద్దు-జాగ్రత్తలు పాటించాలి

- వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా.సుబ్బారాయుడు



**మంచిర్యాలబ్యూరో,డిసెంబరు29, (అక్షరం న్యూస్):** ప్రస్తుతం వ్యాపిస్తున్నా కొవిడ్ వైరస్ పై ఆందోళన చెందవలసిన అవసరం లేదని,అవగాహన కలిగి ఉండి మంచిగా శుభ్రత పాటించాలని మంచిర్యాల జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.సి. సుబ్బారాయుడు అన్నారు.ఆ ఖమ్మంలో చూస్తే జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ కార్యాలయంలో శుక్రవారం డి.ఎస్.ఓ.డా.ఫయాజ్తో కలిసి ఆ కొవిడ్ పై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఆ సందర్భంగా జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ..కొవిడ్ వ్యాప్తిపై ప్రజలు భయాందోళన చెందవలసిన అవసరం లేదని,కొవిడ్ వైరస్ వ్యాప్తి నియంత్రణపై అవగాహన కలిగి ఉండి జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.జిల్లాలోని152 ప్రభుత్వ ఆసుపత్రులు,17(ప్రైవేట్ ఆసుపత్రులలో కొవిడ్ చికిత్స అందించడం జరుగుతుందని,246 ఐ.సి.యు.పడకలు,372 ఐసోలేషన్ పడకలు,7వెంటిలేటర్స్,502 సాధారణ పడకలు అందుబాటులో ఉంచడంతో పాటు 175 మంది వైద్యులు,426 మంది వైద్య సిబ్బంది,491 మంది పారామెడికల్ సిబ్బందిని నియమించడం జరిగిందని వివరించారు.అలాగే 304 ఆక్సోమీటర్లు,7 వేల 348 పి.పి.ఈ.కిట్లు,20 వేల 715 మాస్కులతో వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.అయితే ప్రస్తుతం వ్యాపిస్తున్నా జె.ఎన్.-1 వేరియంట్ వైరస్ నియంత్రణపై ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని గుర్తు చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లతొ సిద్ధంగా ఉన్నామని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారులు వైద్య సేవలు అందించేందుకు అందుబాటులో ఉన్నారని,ప్రతి రోజు 10 మందికి పరీక్షలు చేసే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని వెల్లడించారు.ఆ కొత్త వేరియంట్ ఊపిరితిత్తులపై ప్రభావం చూపుతుందని,10 ఏండ్లలలోపు పిల్లలు,60 సంవత్సరాల వయస్సు దాటిన వృద్ధులు,గర్భిణులు మరింత జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.కాగా సామాజిక దూరం పాటించడం,మాస్క్ ధరించడం,చేతులు శుభ్రపర్చుకోవాలని,అవసరమైతేనే బయటకు వెళ్ళాలని తెలిపారు.ఆ వేరియంట్లో జ్వరం,దగ్గు,గొంతునొప్పి,శ్వాసలో ఇబ్బందులు తలెత్తుతాయని,అనుమానం ఉన్నట్లయితే వెంటనే పరీక్షలు చేసుకొని అవసరమైన మందులు వాడాలని,ఆసుపత్రులలో అన్ని రకాల చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.అ విషయాన్ని ప్రజలందరికీ తెలిసే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.అనంతరం కొవిడ్ వ్యాప్తి నియంత్రణ సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు.ఆ కార్యక్రమంలో జిల్లా పౌరసంబంధాల అధికారి వై.సంపత్కుమార్,ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు హరిచందర్ రెడ్డి,జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి విషయంలో ఎలాంటి అనుమానాలు, ఆందోళన వద్దు

**-జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తాం**
**-అభివృద్ధి,సంక్షేమం మాకు రెండు కళ్ళు**
**- వివక్షత లేకుండా జిల్లాలోని అన్ని ప్రాంతాలను సమంగా అభివృద్ధి చేస్తాం**
**- సాగునీటి రంగంలో పెండింగ్ పనులను పూర్తి చేస్తాం**
**-ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**
**- ప్రజా పాలన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



**సిరిసిల్ల 29, డిసెంబర్ 2023(అక్షరం న్యూస్):** అనుమానాలు, ఆందోళన వద్దు.. విద్యా,వైద్యం,సాగునీరు,రోడ్లు,వంతెనలు ఇలా అన్ని రంగాల పై ప్రత్యేక దృష్టి పెట్టి... కార్మిక, కర్షక, ధార్మిక క్షేత్రమైన రాజన్న సిరిసిల్ల జిల్లా సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలం దరికీ మేలు జరిగేలా చూస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రజలకు ప్రజా పాలన కార్యక్రమం వేదికగా భరోసా నిచ్చారు. సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని 15 వ వార్డులో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.... పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు ప్రతి గడపకూ సంక్షేమాన్ని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమా న్ని చేపట్టిందన్నారు. కొత్త ప్రభుత్వం.. కొత్త ఆలోచనతో ముందుకెళ్లే క్రమంలో ప్రభుత్వం కొలువుదీరిన మొదటి వారం రోజుల్లోనే ప్రజలకు ఉపయోగకరమైన ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు హామీని నెరవేర్చామని చెప్పారు. అదే విధంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం ప్రజల వద్దకే వెళ్లి ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి 6 గ్యారంటీ ల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పనిదినాలలో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ లలోని ప్రతి వార్డులలో ప్రజా పాలన సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామనీ తెలిపారు. మహాలక్ష్మి , రైతు భరోసా, చేయూత, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు మొదలగు పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు ఉచితంగా దరఖాస్తులు అందజే స్తున్నట్లు తెలిపారు. ఒకే దరఖాస్తులలో ఆరు స్కీం లకు దరఖాస్తు చేసుకోవచ్చు ననీ తెలిపారు. అనివార్యకారణాల వలన ఈ రోజు దరఖాస్తు ఇవ్వలేని వారు ఈ నెల 6 వ లోగా మున్సిపల్ కార్యాలయంలో అందజేయవచ్చునని తెలిపారు.మహిళా, మైనార్టీ,రైతు,బిసి,దళిత డిక్లరేషన్ లో పేర్కొన్నట్లు 100 రోజుల్లో అర్హులకు 6 గ్యారంటీ లు అమలు చేస్తామన్నారు. 95 శాతం ప్రజలకు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా లబ్ది చేకూరుతుంద న్నారు. ఇంకా ఏమైనా మిగిలి ఉంటే వాటి పరిష్కారం కృషి చేస్తామని చెప్పారు. ప్రజలు నమ్మకంతో మాకు అవకాశం ఇచ్చారనీ...... ప్రజల కష్ట సుఖాల్లో తోడుంటామని, ప్రభుత్వానికి ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలనీ కోరారు. ఉచిత ప్రయాణంతో బంధాలు బలోపేతం అవుతున్నాయి: మహిళలకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం తో బంధాలు బలోపేతం అవుతున్నాయ నీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బాలికలు,యువతలో విద్యాభి వృద్ధికి, ఆధ్యాత్మిక క్షేత్రాల సందర్శన తద్వారా మానసిక ప్రశాంతతకు దోహదం చేస్తుందన్నారు. మొత్తంగా మహిళా సాధికారిత కు ఈ నిర్ణయం మొదటి అడుగుగా నిలిచిందన్నారు. దరఖాస్తులు సరిపడా అందుబాటులో ఉంచాలి: ప్రజా పాలన సదస్సులలో ప్రజలకు దరఖాస్తులు సరిపడా అందుబాటులో ఉంచాలనీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఒకరోజు ముందుగానే అన్ని కుటుంబాలకు దరఖాస్తులు అంద జేయాలని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శంకరయ్య ,కౌన్సిలర్ లు, ఇంచార్జీ మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫాసత్ అలి బేగ్ పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మామిడిపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం చేశారు.

## ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

-గంగారం ఎంపిడివో వి అపర్ణ





**మహబూబాబాద్ జిల్లా/గంగారం/ డిసెంబర్ 29 (అక్షరం న్యూస్):** ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గంగారం ఎంపిడివో వి అపర్ణ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన దరఖాస్తు కార్యక్రమంలో గంగారం మండలం లోని కామారం మ(రిగూడెం గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ తో కలిసి గంగారం మండల ఎంపిడివో వి అపర్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో ఈనెల 28 నుండి జనవరి 6 వరకు గృహజ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, రైతుభరోసా, రైతులు,రైతు కూలీలు అందరూ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సుర్ణపాక సరోజన జగ్గారావు ప్రజాపాలన ఆఫీసర్లు సిడిపిఓ నిలోఫర్ అజ్మీ ఏ సత్యనారాయణ ఎంపిఓ ఐకెపి రెవిన్యూ సిబ్బంది ఆరోగ్యం, అంగన్వాడీ టీచర్స్ ,ఆశా వర్కర్స్ పంచాయతీ సెక్రటరీ లు టీం మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాలను ఘనంగా సన్మానించిన కార్మిక సంఘం నేతలు



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.29/ అక్షరం టౌన్ న్యూస్:** విద్యానగర్ లోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో సింగరేణి గుర్తింపు కార్మిక ఎన్నికల్లో కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాల్లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘమైన ఐఎన్ టియుసి సంఘం విజయానికై ఇంచార్జులుగా వ్యవహరించిన డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్యలను కార్మిక నేతలు ఘనంగా సన్మానించారు. ఎన్నికల్లో కొత్వాల, యర్రంశెట్టిలు చూపిన చొరవను, సమన్వయాన్ని కార్మిక నాయకులు కొనియాడారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలి

- ప్రభుత్వానికి, పరిపాలనకు అధికారులు వారధి 13వ కౌన్సిలర్ : వనచర్ల విమల
- 13 వార్డు కమ్యూనిటీ హాల్ లో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.29/ అక్షరం టౌన్ న్యూస్ :** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించే దిశగా అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని 13 వార్డు కౌన్సిలర్ వనచర్ల విమల పేర్కొన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ 13 వార్డు కమ్యూనిటీ హాల్ లో జరిగిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని శుక్రవారం ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వనచర్ల విమల మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో అధికారుల పాత్ర కీలకమన్నారు. ప్రభుత్వానికి, పరిపాలనకు అధికారులు వారధిలాంటివారని, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి అర్హులకు అందజేయాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంటుందన్నారు. జనవరి 6వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రజాపాలన కార్యక్రమంలో అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని, అర్హులకు ప్రభుత్వం పథకాలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ వేణుగోపాల్, టిఎంసి వెంకటేశ్వర్లు, సిఓ శాంతకుమార్, సబ్ ఇంజనీర్ శ్రీలక్ష్మి, శ్రీవాణి జూనియర్ అసిస్టెంట్, వార్డ్ ఆఫీసర్ వర్స కుమార్, కృష్ణ కుమారి, బిల్ కలెక్టర్ సంతోష్ కుమార్, మెప్మా ఆర్పి చంద్రకాంత, ఏఎన్ఎం శారద, జ్యోతి, ఆశ కార్యకర్త రాంసీత, అరుణ కుమారి, సుజాత, క్రాంతి రత్నం, మున్సిపల్ సిబ్బంది అనిత, స్థానికులు సుధ, కళ్యాణి, అనూహ్య తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిదేళ్లలో ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వని ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది

- ప్రజాపాలన ద్వారా అందరికి 6 గ్యారంటీలు అందుతాయి టీపీసీసీ సభ్యులు : నాగా సీతారాములు



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ డిసెంబర్.29/ అక్షరం టౌన్ న్యూస్:** ఆరు గ్యారంటీ దరఖాస్తు స్వీకరణను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలు రుణపడి ఉంటారని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పేర్కొన్నారు. ఇది దొరల ప్రభుత్వం కాదు.. ప్రజల ప్రభుత్వం అని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రజల దగ్గరికే వెళ్లి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని అన్నారు. అర్హత ఉన్నవారందరూ దరఖాస్తు చేసుకోవచ్చునీ, పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కాకుండా ఉంటే బాగుండని బీఆర్ఎస్ అనుకుంటోందనీ, తొమ్మిదేళ్లలో ఒక్కరికి కూడా రేషన్‌కార్డు ఇవ్వని ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదనీ విమర్శించారు. పేదలకు పంచిన భూములను గత ప్రభుత్వం లాక్కుందని కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో నిరుపేదలకు భూములు అసైన్ చేస్తే టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక వాటిని అమ్ముకున్నారని ఆరోపించారు. గ్యారెంటీ స్కీమ్ అమలు కోసం ప్రతి గ్రామంలో కౌంటర్ ఉంటుందనీ అన్నారు. జనవరి ఆరో తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తారనీ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాగా సీతారాములు పిలుపునిచ్చారు. గత పాలకుల మాదిరి మా పార్టీలోకి వస్తేనే ఇల్లు, పెన్షన్ ఇస్తామనేది ఉండదని ఎన్నికలు అయిపోయాక రాజకీయాలు ఉండవని ప్రజలు అందరూ ప్రభుత్వానికి హక్కుదారులన్నారు.

# 30 డివిజన్లో 6 గ్యారంటీలను వివరిస్తున్న కాంగ్రెస్ నాయకుడు రాము





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 29/అక్షరం న్యూస్:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 30వ డివిజన్ మల్లికార్జున నగర్,సీతానగర్, అంబేద్కర్ నగర్,హనుమాన్ నగర్ లలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి మహాలక్ష్మి 6 గ్యారెంటీ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి కుటుంబానికి 6 గ్యారంటీ పథకాల గురించి అవగాహన కల్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ రామగుండం యువ నాయకుడు నెలకంటి రామ్. తేది. 2-01-2024.రోజున ఉదయం.8:00 గంటలకు సీతా నగర్ గిర్ని సెంటర్లో ఏర్పాటు చేస్తున్నటువంటి ఈ కార్యక్రమానికి 30వ డివిజన్ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో,కనక లక్ష్మి,నారాయణ,దాముఖ పవన్,వేంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు క్షేత్రస్థాయిలో సేవలు అందించాలి

- ప్రజాపాలన ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి వాకాటి కరుణ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) డిసెంబర్ 29 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందని మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్, ప్రజా పాలన ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి వాకాటి కరుణ అన్నారు.శుక్రవారం మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని మహిళ శిశు సంక్షేమ శాఖ కమిషనర్, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా పాలన ప్రత్యేక అధికారి వాకటి కరుణ,జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫార్మర్ పింకేష్ లలిత్ కుమార్ తో సందర్శించారు.ఈ సందర్భంగా జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాలను ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా నిర్వహిస్తున్నామని అన్నారు. లబ్ధిదారులకు కావాల్సిన అన్ని దరఖాస్తులు సంబంధిత కేంద్రాలలో సిద్ధంగా ఉంచామని తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తుల సమర్పణ, ఏదైనా సందేహాలు సలహాలు సమస్యల పరిష్కారం కొరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సిబ్బందిని అందుబాటులో ఉంచామని తెలపడం జరిగింది. ప్రజలు ఏమైనా సమస్యలు సందేహాలు ఉంటే కంట్రోల్ రూమ్ లోని 8716293880 నెంబర్ కు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వెస్ట్ జోన్ డిసిపి సీతారాం, స్టేషన్ ఘనపూర్ ఆర్డీవో వాసం రామ్మూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్,ఎంపీడీవో మహమ్మద్ హాషీమ్,తహసిల్దార్ యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.





# ఎన్టిపిసిలో ... నేడు ఆనందమేళ ..రేపు బై బై మేళ





**జ్యోతి నగర్ డిసెంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :**

ఎన్టిపిసి రామగుండంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించడానికి ఎన్టిపిసి రిక్రియేషన్ క్లబ్ అధికారుల స్పందన క్లబ్ ఏర్పాట్లు చేస్తోంది పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ వైభవంగా జరిగే ఈ వేడుకలను టౌన్ షిప్ లోని రిక్రియేషన్ క్లబ్ గ్రౌండ్లో కార్యక్రమాలు నిర్వహిస్తారు. శనివారం దీప్తి మహిళా సమితి ఆధ్వర్యంలో ఆనందమేళా నిర్వహిస్తున్నారు. ఈ గ్రౌండ్లో వివిధ స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నారు గేమ్స్ ఆహార ఫలహారశాలలు ఈ స్టాల్స్ లో ఉంటాయి 31న జరిగే బై బై మేళలో ముఖ్యఅతిథిగా రామగుండం ఎన్టిపిసి చీఫ్ జనరల్ మేనేజర్ కేదార్ రంజాన్ పండుగ హాజరవుతున్నారు. హైదరాబాద్ కు చెందిన సాకర్ ఎంటర్టైన్మెంట్ మ్యూజికల్ నైట్ నిర్వహిస్తున్నారు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా స్థానిక కళాకారులతో ఏర్పాటు చేస్తున్నారు.

# అయోధ్య రాముని పూజిత అక్షింతల ఊరేగింపు





**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-29(అక్షరం న్యూస్) :** అయోధ్య రామమందిరం పనులు పూర్తి కావస్తున్న తరుణంలో వచ్చే ఏడాది జనవరిలో రామ విగ్రహ ప్రతిష్ట జరగనుంది. ఈ సందర్భంగా ఇప్పటికే గ్రామగ్రామాన మందిరానికి సంబంధించిన అక్షింతల ఊరేగింపు జరుగుతుంది.ఈ నేపథ్యంలో ముస్తాబాద్ మండలంలో ని పోతుగల్, మద్దికుంట,అవునూర్ గ్రామాలలో గ్రామ ప్రధాన ఆలయల నుండి ప్రధాన రహదారి గుండా ఆర్ఎస్ఎస్, విశ్వహిందు పరిషత్, హిందూ సంఘాలు, రామభక్తులు, యువకులు పెద్ద ఎత్తున హాజరై సంస్కృతిక, భజన కార్యక్రమాలు, మహిళల హారతులతో ఊరేగింపు ర్యాలీ తీశారు యావత్ హిందూ సమాజం కలలు కన్నా రాముని గుడి నిర్మాణం పూర్తి అయిందని, వచ్చే జనవరి 22 ను అయోధ్యలో శ్రీరాముని స్థాపనని హిందుపండగలైన దీపావళి, ఉగాది, దసరాలా జరుపుకోవాలని, పిల్లలకు మన వేదాలు, మహాభారతం, రామాయణం ఇతిహాసాలు నేర్పి శ్రీరామునిలా ఆదర్శ వంతులుగా తీర్చిదిద్దాలని అన్నారు దేవుని విగ్రహాలతో పాటుగా శ్రీరాముని కళశాలను మేళ తాళాల నడుమ ఊరేగింపు చేశారు.

భక్తి గీతాలు, భజనలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జనగామ శరత్ రావు,కదిరే స్వామిగౌడ్,తోట ధర్మేందర్, వరి వెంకటేష్,కొల పర్శరాములు,కొల కృష్ణ,శంకర్,సౌళ్ళ క్రాంతి సతీష్ చందర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన వార్డు సభలలో 11 వేలకుపైగా దరఖాస్తులు స్వీకరణ

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 29/అక్షరం న్యూస్:** అభయహస్తం గ్యారంటీ పథకాలలో అర్హులు లబ్ధి పొందడానికై రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో నిర్వహిస్తున్న ప్రజా పాలన వార్డు సభల్లో శుక్రవారం సాయంత్రం వరకు ప్రజల నుండి పదకొండువేలకు పైగా ధరఖాస్తులు స్వీకరించారు.గురువారం ఒక్కరోజే 6990 ధరఖాస్తులు రాగా రెండవ రోజు శుక్రవారం సాయంత్రం 5.00 గంటల వరకు నాలుగు వేలకు పైగా ధరఖాస్తులు వచ్చాయి.శుక్రవారం ఉదయం 9,10,11, 12 మధ్యాహ్నం 13,14,15,16 డివిజన్ లలో వార్డు సభలు నిర్వహించారు.వార్డు సభ లలో రామగుండం నగర పాలక సంస్థ మేయర్ బంగి అనిల్ కుమార్, కమిషనర్ సి.హెచ్.నాగేశ్వర్ తో పాటు స్థానిక కార్పొరేటర్లు,వివిధ విభాగాల అధికారులుపాల్గొన్నారు కాగా శనివారం ఉదయం 17,18,19,20 మధ్యాహ్నం 21,22,23,24 డివిజన్ లలో ఈ వార్డు సభలు నిర్వహించనున్నారు.







# సింగరేణి కార్మిక ఉద్యమ నేత, త్యాగశీలి, పోరు బిడ్డ బరిగెల

**- ఘనంగా కామ్రేడ్ బరిగెల సాయిలు 5వ వర్ధంతి వేడుకలు.**
**- వీరులకు మరణం ఉండదు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే : కూనంనేని సాంబశివరావు.**
**- బరిగెల సాయిలు జీవిత స్ఫూర్తితో యువత ముందుకు నడవాలి ఎస్. కె.సాబీర్ పాషా**



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం /డిసెంబర్.29/ అక్షరం టౌన్ న్యూస్ :** వీరులకు మరణం ఉండదని మనిషిగా బ్రతకడం గొప్పకాదని అది కమ్యూనిస్టుగా బ్రతికిన వాడికి మాత్రమే ఆ ఉన్నతమైన స్థానం లభిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం పట్టణ పరిధిలోని రామవరంలో కామ్రేడ్ బరిగెల సాయిలు 5వ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ పోరాటాల గడ్డ పంజాబీ గడ్డ కు చెందిన కమ్యూనిస్టు పార్టీ ముద్దుబిడ్డ సిపిఐ ,ఎఐటియుసి రాష్ట్ర నాయకుడు, కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ కామ్రేడ్ బరిగెల సాయిలు గతించి ఐదు సంవత్సరాలు గడిచిన వారి ఉద్యమ స్ఫూర్తి కార్యకర్తల్లో నిగూఢమై ఉన్నదని, కమ్యూనిస్టు అనే వ్యక్తి మరణించిన చిరస్థాయిగా చిరంజీవిలా జీవించి ఉంటారని, వీరులకు మరణం ఉండదని, మనిషిగా బ్రతకడం గొప్పకాదని అది కమ్యూనిస్టుగా బ్రతికిన వాడికి మాత్రమే ఆ ఉన్నతమైన స్థానం లభిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. బరిగెల యువజన నాయకుడిగా కమ్యూనిస్టు పార్టీ క్రియాశీల సభ్యుడిగా, రాష్ట్ర స్థాయి కౌన్సిల్ సభ్యుడిగా కార్మిక వర్గానికి ఎనలేని కృషి చేసిన సాయిలు యూనియన్ కొమురయ్య, వంగా రాజేశ్వరరావు ఉద్యమ స్ఫూర్తితో పార్టీకి ప్రజా సంఘాలకు దళిత ఉద్యమాలకు వూతమిచ్చిన సాయిలు కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని ,ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేసిన నాడు మాత్రమే అతనికి నిజమైన నివాళులర్పించినట్లు అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాష మాట్లాడుతూ యువతరానికి కమ్యూనిస్టు భావాలతో ఆదర్శంగా నిలిచిన యోధులు బరిగెల సాయిలు అని, వారి స్ఫూర్తితో యువత ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏఐటీయూసీ, దళిత సంఘాలు, ప్రజా సంఘాల జిల్లా నాయకులు బందెల నరసయ్య, వంగా వెంకట్, గనిగల వీరస్వామి, వాసిరెడ్డి మురళి, బరిగెల సంపూర్ణ, కరీష రత్నకుమారి, పేయ్యాల రంగారావు, పాటి మోహన్రావు, ఎర్రబెల్లి శంకర్, దాట్ల శ్రావణ్, ఎస్.కె ఘాయుం, ఎస్.కె ఖయ్యూం,అశోక్ ,కుమార్ , దిలీప్,కత్తి రాజు, కుమ్మరి మధు,మర్రి గోపి, సందబోయిన శ్రీనివాస్, తదితరులు ఎండి ముస్తఫా,బట్టు నరేష్, జగ్గారావు, చంద్రయ్య, సామర్ల సమ్మయ్య, కొయ్యడ వెంకన్న, కొత్తూరు, మాతంగి లింగయ్య, మాటెటి గోపాల్,కూరగాయల శ్రీను,రఘు,తాడి వెంకట్రావు, కే. మదనయ్య, ఐ. శంకర్, కొత్తూరు రవి, జనగం రాజయ్య, మద్దెల విజయలక్ష్మి ,భాగ్య, షాహిన్ ,బరిగెల సాయిలు గారి కుటుంబ సభ్యులు బరిగెల సంపూర్ణ, బరిగెల ప్రవీణ్, బరిగెల భూపేష్ ,పద్మలత ,శ్రీలత ,హరీష్ కుమార్ ,సాయి లోకేష్ కుమార్, సాయి వర్ధిని, ముంజ శశికాంత్, సూదనాల లక్ష్మీనర్సు, సుధనల ప్రణీత్, మన్నెంపెల్లి నిఖిల్,అన్ని ప్రజా సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

# కొత్త సంవత్సర వేడుకలకు సిద్ధంగా యువత

**- ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపేందుకు ముందస్తు ప్లాన్**

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-29(అక్షరం న్యూస్):** లాస్ట్ ఇయర్ మిస్ అయిన మామ.. ఈ సారి ఆ ప్రసక్తే లేదు. ఇయర్ ఎండ్ మస్త్ జోష్ ఉండాలె' ఇద్దరు స్నేహితుల మాట.. అప్పుడు ఇద్దరమే ఉన్నాం.. ఇప్పుడు ముగ్గురమయ్యాం. సంబురాలు కూడా పెరుగాలి చూడు' భర్తతో ఓ భార్య.. పార్టీ.. పార్టీ.. పార్టీ.. ఎవరినోట విన్నా అదే మాట. ఏ నలుగురు కూర్చున్నా అదే ముచ్చట. అది ఇల్లయినా, బజారైనా అదే గుసగుస.. బంధులైనా, దోస్తులైనా అదే చర్చ. ఒక్కొక్కరు ఒక్కోలా కిరాక్‌గా ఇయర్ ఎండింగ్ పార్టీ చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. నలుగురితో కలిసి జోష్‌గా ఎంజాయ్ చేసేందుకు ప్రణాళికలు వేస్తున్నారు. యూత్ మాస్‌గా సిద్ధమవుతుంటే.. ఫ్యామిలీస్ క్లాస్‌గా.. గేటెడ్ కమ్యూనిటీలు జోష్‌గా వేడుకలకు సిద్ధమవుతున్నారు. నూతన సంవత్సర వేడుకలను రెట్టించిన ఉత్సాహంతో జరుపుకొనేందుకు యువత సిద్ధమైంది. ఇప్పటికే స్నేహితులంతా ఒక్కచోటకు చేరి చర్చలు మొదలుపెట్టారు. 31వ తేదీ రాత్రి 7 గంటల నుంచే సంబురాలు మొదలయ్యేలా ప్లాన్ చేసుకుంటున్నారు. సరైన చోటును ఎంపిక చేసుకున్నారు.చిన్నపాటి డీజేలకు ఆర్డర్లు ఇచ్చేశారు. రాత్రి 12 గంటల వరకు ఎంజాయ్ చేసేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఫుడ్ మొదలు, కూల్‌డ్రింక్స్‌తోపాటు అంతా పక్కాగా సిద్ధం చేసేస్తున్నారు. పలుచోట్ల అదేరోజు రాత్రి వివిధ క్రీడా పోటీల నిర్వహణకు సిద్ధమవుతున్నారు. ఆపై డీజే సౌండ్ల మధ్య స్టెప్పులతో అదరగొట్టాలని ప్లాన్ వేసుకుంటున్నారు. ఆపై కేకులు కట్ చేసేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రజల అభిరుచులకు అనుగుణంగా వ్యాపారులు నోరూరించే కేక్‌లను తయారు చేసి ప్రత్యేక ఆఫర్లను ప్రకటించారు. వెనీలా కేక్, స్ట్రాబెర్రీ, బట్టర్ స్కాచ్, ఫ్రూట్స్‌కేక్, కూల్‌కేక్‌తో పాటు పలు రకాలైన కేక్‌లను అమ్మకాలకు సిద్ధం చేస్తున్నారు. యువతను ఆకర్షించేందుకు కేక్‌లను కేజీకి 250 నుంచి 800 వరకు అమ్మకాలకు పెట్టారు. ఎగ్‌లెస్, కూల్ కేక్‌లు కేజీ 350 నుంచి 1500 వరకు విక్రయిస్తున్నారు. వీటితోపాటు ప్రత్యేక ధరలతో చికెన్, మటన్, చికెన్ ధమ్ బిర్యానీ, వెజ్ బిర్యానీ, విజిటేబుల్ బిర్యానీలను విక్రయాలపై ఆఫర్ ప్రకటించారు. వీటికి కూల్ డ్రింక్స్ బహుమతిగా ఇస్తూ పలు చోట్ల వ్యాపారులు జనాలను ఆకట్టుకోవడానికి. నూతనంగా ఏర్పాటు చేసిన పలు బిర్యానీ కేంద్రాల నిర్వాహకులు తక్కువ ధరలకు కేజీ, 2 కేజీలు, 5 కేజీలు, 10 కేజీల బిర్యానీని బకెట్ల ద్వారా కస్టమర్లకు అందించనున్నారు. మరో వైపు పోలీస్ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు ఎలాంటి డి జె లకు అనుమతులు లేవని,సాయంత్రం నుంచే డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరుకుతె చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వివాదాలకు తావులేకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవలని సూచనలు చేశారు ఏది ఏమైనా నూతన సంవత్సర వేడుకలకు తగ్గేదే లేదంటున్నారు యువత..







## రాజు చూపు సజీవం..!

**- నేత్రదానం చేసిన లారీ క్లినర్ - అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు.**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 29/అక్షరం న్యూస్:** గోదావరిఖనిలోని చంద్రబాబు కాలనీకి చెందిన రాగుల రాజు(39) అనే లారీ క్లినర్ అనారోగ్య సమస్యలతో గురువారం సాయంత్రం మృతి చెందగా,శుక్రవారం అంత్యక్రియలు పూర్తి చేశారు. మరణించిన రాజు నేత్రాలను దానం చేస్తే, ఇద్దరికి కంటి చూపు వస్తుందని కుటుంబ సభ్యులకు గోదావరిఖని జీజీహెచ్ ఆసుపత్రిలోని ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ బాలు అవగాహన కల్పించారు. స్పందించిన కుటుంబ సభ్యులు రాజును కోల్పోయిన దుఃఖంలో కూడా ఇద్దరికి చూపును ఇవ్వడానికి ఆయన నేత్రాలను దానం చేయడానికి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. నేత్రాలను సేకరించిన బాలు, వాటిని హైదరాబాద్ కు తరలించారు. నేత్రదాత తల్లిదండ్రులు లక్ష్మీ, భూమయ్య, భార్య వాణి, తమ్ముడు శ్రీకాంత్, చెల్లి బావ జ్యోతి, కిరణ్ ను సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు టి.శ్రావణ్ కుమార్, కార్యదర్శి సీహెచ్. లింగమూర్తి, ప్రతినిధులు నూక రమేష్, భీష్మాచారి, చంద్రమౌళి, వాసు, రాజమౌళి, అన్నపూర్ణ, 26వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత, రాజు, లయన్స్ క్లబ్ ప్రతినిధురాళ్లు తానిపర్తి విజయలక్ష్మి, కళావతి, మనీషా తదితరులు అభినందించారు.

## మితిమీరిన రాజకీయ జోక్యంతో సింగరేణి సంస్థను భ్రష్టు పట్టించారు....

**- ప్రైవేటీకర ముప్పు నుంచి సింగరేణిని రక్షించుకుంటాం**
**- ఎన్నికల హామీల అమలు చేసేందుకు కృషి చేద్దాం సిపిఐ జిల్లా కార్యదర్శి :ఎస్.కే. సాబీర్ పాషా**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.29/ అక్షరం టౌన్ న్యూస్:** ప్రైవేటీకరణ ముప్పు నుంచి సింగరేణి సంస్థను పరిరక్షించుకునేందుకు కృషి చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం ఏరియాలోని జికె ఉపరితలగనిలో శుక్రవారం జరిగిన పిట్ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. పోరాట చరిత్ర గల ఏఐటీయూసీకి సింగరేణి పరిరక్షణ భాద్యతలను కార్మికులు అప్పగించారని, ఈ భాద్యతను భాద్యతగా నిర్వర్తిస్తామని స్పష్టం చేశారు. గడిచిన పదేళ్లు కార్మికులు ఎన్నో కష్టాలు అనుభవించారని, గత గుర్తింపు సంఘం కార్మికుల కోసం కాకుండా వ్యక్తిగత ప్రయోజనాలకోసం, ప్రభుత్వ ఖజానా నింపేందుకే పనిచేసిందని ఆరోపించారు. మితిమీరిన రాజకీయ జోక్యంతో సింగరేణి సంస్థను బ్రష్టు పట్టించారని, అందుకు భిన్నంగా ఏఐటీయూసీ కార్మికుల ప్రయోజనాలకోసం అనునిత్యం పనిచేస్తుందని స్పష్టం చేశారు. కార్మిక చట్టాల అమలుకోసం, బొగ్గుగనుల ప్రైవేటీకరణ, వేలంపాటకు వ్యతిరేకంగా కార్మికోద్యమాలు నిర్మిస్తామని అన్నారు. కార్మికులకు ఏ ఆపద వచ్చినా ఏఐటీయూసీ కార్యాలయ తలుపుతట్టితే తీర్చేందుకు సిద్ధంగా ఉంటామని అన్నారు. సమావేశంలో వట్టికొండ మల్లికార్జున్ రావు, గానగళ్ల వీరాస్వామి, కత్తెర రాములు, సందెబోయిన శ్రీనివాస్, తిరుపతి, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పథకాల అమలులో ఎలాంటి పైరవీలకు తావుండబోదు

**- ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించాలి...**
**- దరఖాస్తుల కొరత లేకుండా చర్యలు చేపట్టాలి....**
**- పాల్వంచ గాంధీనగర్ 5వార్డులో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే : కూనంనేని సాంబశివరావు**



**భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ డిసెంబర్.29/ అక్షరం న్యూస్:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న ఆరు పథకాలు ప్రతి పేదవారికి అందించాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అధికారులకు సూచించారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోనీ గాంధీనగర్ (5వార్డులో) జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అమలుచేస్తున్న మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలతో పేదల స్థితిగతులు మారతాయని అన్నారు. పథకాల అమలులో ఎలాంటి పైరవీలకు తావుండబోదని, ప్రజలు నేరుగా అధికారులను సంప్రదించి తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఆరు రోజులపాటు జరిగే గ్రామ, వార్డు సభలను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమకు కావాల్సిన పథకాన్ని దరఖాస్తు రూపంలో అధికారులకు అందించాలని కోరారు. అభయ హస్తం దరఖాస్తుల కొరత లేకుండా అధికారులు చర్యను చేపట్టాలని, ప్రతి ఇంటికి దరఖాస్తు చేరేవిదంగా తగిన ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులపై త్వరితగతిన విచారణ పూర్తిచేసి పథకాలు అమలు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్వామి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, మున్సిపల్ డిఈ, ఏఈ, సానిటరీ ఇన్స్పెక్టర్, సీపీఐ నాయకులు ముత్యాల విశ్వనాథం, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, అన్నారపు వెంకటేశ్వర్లు, ఎస్. కె. పాషా మరియు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తాం

**- సిరిసిల్ల జర్నలిస్టులకు ఆరు మాసాల్లో ఇండ్ల పట్టాలు, నిర్మాణాలు**
**- ప్రభుత్వ విప్, వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సిరిసిల్ల, 29 డిసెంబర్ 2023(అక్షరం న్యూస్):** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పాటుపడుతామని, పట్టాలు రాని జర్నలి స్టులకు పట్టాలు ఇప్పించడంతోపాటు జర్నలిస్టులు అందరికీ ఇండ్ల నిర్మాణానికి ఆరు మాసాలలోపు పరిష్కరించడం జరుగుతుందని ప్రభుత్వ విప్, వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొ న్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి లను ప్రెస్ క్లబ్ పాలకవర్గం,సభ్యులు శాలువాతో సత్కరించారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని అధికారంలోకి రాక ముందే హామీ ఇచ్చామని గుర్తుచేశారు. జర్నలిస్టులకు ఇచ్చిన హామీ ప్రకారం ఇంటి స్థలాలతో పాటు ఇండ్లను కూడా ప్రభుత్వం నిర్మించి ఇస్తుందని హామీ ఇచ్చారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉందన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా ఉండిప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు.ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆకుల జయంత్, ప్రధాన కార్యదర్శి పరకాల ప్రవీణ్ కుమార్, రఘు, రాపెల్లి భాస్కర్ కాయితి మహేందర్, పాలక వర్గం, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

